తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 298 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 10 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## మాజీ ప్రధాని పీవీకి వరించిన
# భారతరత్న పురస్కారం

పీవీకి భారతరత్న ప్రకటనపై
ప్రధాని మోదీ హర్షం వ్యక్తం
ప్రకటనపై స్పందించిన తెలంగాణ
ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రులు

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహారావుకు అరుదైన గౌరవం దక్కింది. దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న వరించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. పీవీకి భారతరత్న వరించడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశానికి పీవీ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఓ రాజ%అ%తిజ్ఞుడిగా ఈ దేశానికి పీవీ నర్సింహారావు అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ప్రధాన

మిగతా 2 లో



## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

ఏడాదికి రూ.12 వేలు అందజేస్తామని హామీ
వచ్చే బడ్జెట్‌లో కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం

2 లో..



## టిఎస్ ఈసెట్, లాసెట్ షెడ్యూల్ విడుదల

ఈనెల 15 నుంచి ఏప్రిల్ 16 వరకు దరఖాస్తులకు ప్రకటన




2 లో..






2

# పిల్లల తల్లిదండ్రుల్లో భయం.. భయం

భయందోళనకు గురించేస్తున్న
చిన్నపిల్లల కిడ్నాప్ ప్రచారం
వాస్తవ.. అవాస్తవాలను స్పష్టం చేయాలని
పోలీసులను కోరుతున్న తల్లిదండ్రులు

వరంగల్ మరియు వరంగల్ చుట్టు పక్కలా ఓ వార్త జోరుగా ప్రచారం జరుగుతోంది.. అంతే కాకుండా తీవ్ర భయందోళనకు గురించేస్తున్నది. ఆ ప్రచార సమాచారం తెలిసిన వారిలో.. కొత్తవారిని ఎవరిని చూసినా ప్రజలు అనుమానం రికెత్తే విధంగా పరిస్థితి చోటుచేసుకున్నది. దీనికి కారణం వరంగల్ జిల్లాలో తాజాగా జరుగుతున్న చిన్నపిల్లల కిడ్నాప్ ప్రచారం. ఈ ప్రచారం చిన్నారులకు, చిన్నపిల్లల తల్లిదండ్రులకు తీవ్ర భయందోళనలకు గురించేస్తున్నది.



## సుప్రీంకోర్టు నుండి తెలంగాణ సీఎం రేవంత్‌కి నోటీసులు

ఓటుకు నోటు కేసు విచారణను
మధ్యప్రదేశ్‌కు మార్చాలని పిటిషన్ దాఖలు
నాలుగు వారాల్లో స్పందించాలని
సుప్రీంకోర్టు ఆదేశాలు

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు విచారణను తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్‌కు మార్చాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్ నుంచి కేసు విచారణ మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు మార్చాలని ట్రాన్స్ఫర్ పిటిషన్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారణ జరిపింది. కేసు విచారణను భోపాల్‌కు బదిలీ చేయాలన్న వ్యవహారంపై తెలంగాణ

మిగతా 2 లో

## సోషల్ మీడియా పోస్టుల జవాబుదారికి చట్టాల రూపకల్పన

రాజ్యసభలో పేర్కొన్న ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్



2 లో..





## వాడి వేడిగా 2వ రోజు అసెంబ్లీ సమావేశం

రాష్ట్ర అభివృద్ధిపై "పల్లా" ప్రశ్నల వర్షం

మేనిఫెస్టోలోని అంశాలు గవర్నర్ ప్రసంగంలో లేవని ప్రస్తావించిన పల్లా
పల్లా వ్యాఖ్యలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన మంత్రి పొన్నం

.. వివరాలు 2లో

## తాటికొండ రాజయ్యను కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వొద్దంటూ నిరసనలు

ఆయనో కామాందుడని ఆరోపించిన మహిళా కార్యకర్తలు
టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్
వినతిపత్రం అందజేత

2లో . .





## తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు చెరిపివేయడం ఎవరితరం కాదు

తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

.. వివరాలు 2లో

# పిల్లల తల్లిదండ్రుల్లో భయం భయం

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 09 (తీన్మార్ న్యూస్): వరంగల్ మరియు వరంగల్ చుట్టు పక్కలా ఓ వార్త జోరుగా ప్రచారం జరుగుతోంది.. అంతే కాకుండా తీవ్ర భయందోళనకు గురించేస్తున్నది. ఆ ప్రచార సమాచారం తెలిసిన వారిలో.. కొత్తవారిని ఎవరిని చూసినా ప్రజలు అనుమానం రికెత్తే విధంగా పరిస్థితి చోటుచేసుకున్నది. దీనికి కారణం వరంగల్ జిల్లాలో తాజాగా జరుగుతున్న చిన్నపిల్లల కిడ్నాప్ ప్రచారం. ఈ ప్రచారం చిన్నారులకు, చిన్నపిల్లల తల్లిదండ్రులకు తీవ్ర భయందోళనలకు గురించేస్తున్నది. వివరాల్లోకి వెళితే.. వరంగల్ జిల్లాలో పిల్లల కిడ్నాప్ చేసే ముఠాలుగా సంచరిస్తున్నారు అన్న వార్త ప్రస్తుతం సంచలనంగా మారింది. కిడ్నాప్ ముఠాలు వరంగల్ జిల్లా మరియు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నాయి అని గత కొద్ది రోజులుగా ప్రజల మధ్య అలాగే సామాజిక మాధ్యమాలలో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో పిల్లల తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఇటీవలే రాయపర్తి మండలం బురహాన్ పల్లిలో గల ప్రభుత్వ పాఠశాల వద్ద బుర్కా ధరించిన ఇద్దరు స్కూల్ పిల్లలను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించారని, నలుగురు వ్యక్తులు ఆటోలో వచ్చి స్కూల్ విద్యార్థులను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నం చేయగా, వారిని చూసిన విద్యార్థులు కేకులు పెడుతూ అక్కడి నుంచి పరుగులు పెట్టారు. దీంతో అప్రమత్తమైన ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేశారని, అలాగే మరో సంఘటన చూస్తే.. వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో స్కూల్ నుండి ఇంటికి వెళ్తున్న ఒక విద్యార్థిని ఇద్దరు వ్యక్తులు కిడ్నాప్ చేసే ప్రయత్నం చేయగా బాలుడు భయంతో కేకలు పెడుతూ స్కూల్ లోకి పరుగులు పెట్టాడు. ఇది తెలిసిన ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు దీనిపై విచారణ జరుపుతున్నారనే ప్రచారం పట్టణ మరియు గ్రామాలలో పిల్లల తల్లిదండ్రుల మధ్య తీవ్ర ఆందోళనకు గురించేస్తున్నట్లుగా సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రచారానికి సంబందించిన వాస్తవ.. అవాస్తవ సమాచారాన్ని పోలీసులు స్పష్టంగా ప్రకటించాలని పిల్లల తల్లిదండ్రులు అధికారులను కోరుకుంటున్నారు.



## సుప్రీంకోర్టు నుండి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి నోటీసులు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి, ఇతర ప్రతివాదులకు ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. సీఎం, హోం మంత్రిగా ఒకరే బాధ్యతలు నిర్వహిస్తున్నారని వెంటనే ట్రయల్ కూడా మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు ట్రయల్ మొదలైతే విచారణపై ప్రభావం చూపే అవకాశం ఉందని పిటిషనర్ జగదీష్ రెడ్డి తరపు న్యాయవాది మోహిత్ రావు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఒకవేళ ట్రయల్‌పై అలాంటి ప్రభావం ఉందనుకుంటే తాము ఎలా చూస్తూ ఉంటామని జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఈ కేసులో ట్రయల్‌ని నిలుపుదల చేస్తూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా పిటీషనర్ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డిపై 88 క్రిమినల్ కేసులు నమోదైనట్లు పిటిషనర్ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన 100 రోజుల్లో గత ప్రభుత్వం చెప్పినట్లు విన్న పోలీసు అధికారులందరిని నగ్నంగా పరేడ్ చేస్తా అని గతంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వివరాలను కూడా ధర్మాసనంకు పిటిషనర్ అందజేశారు. పిటిషనర్ వాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యక్తిగతంగా సీఎం రేవంత్ రెడ్డి, ఇతర ప్రతివాదులకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు నాలుగు వారాల్లో స్పందించాలని అందులో పేర్కొంది.

## తాటికొండ రాజయ్యను కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వొద్దంటూ నిరసనలు


తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 09 (తీన్మార్ న్యూస్): వరంగల్ కు చెందిన మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం పెద్ద ఎత్తున హైదరాబాద్ లోని గాంధీ భవన్ ను ముట్టడించి నిరసన తెలిపారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వొద్దని వారు డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో తాటికొండ రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లో మహిళ కార్యకర్తలకు మానాభిమానాలపై రక్షణ లేకుండా పోయిందని వారు ఆరోపించారు. ఆయన కామాందుడని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించవద్దని స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం మహిళా నాయకులు కార్యకర్తలు హైదరాబాద్ లోని గాంధీ భవన్ ను ముట్టడించారు. అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటికొండ రాజయ్య లాంటి కామాందుణ్ని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుంటే మహిళా కార్యకర్తలకు నాయకులకు రక్షణ ఉండదని అన్నారు. కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను బెదిరింపులకు, అక్రమ కేసులకు పాల్పడిన ఘటనలు గుర్తు చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే నాయకులు, కార్యకర్తలు అన్నో వ్యయప్రయాసలు పడుతున్నారని ఇప్పుడు తాటికొండ రాజయ్య పార్టీలోకి వస్తే ఆయన అనుచరుల పెత్తనం నడుస్తుందని అన్నారు. మళ్ళీ కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు.

## మాజీ ప్రధాని పీవీకి వరించిన భారతరత్న పురస్కారం



మొదటి పేజీ తరువాయి

మంత్రిగా పీవీ అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఓ రాజనీతిజ్ఞుడిగా ఈ దేశానికి పీవీ నర్సింహారావు వివిధ హోదాల్లో విస్తృతమైన సేవలందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ప్రధాన మంత్రిగా, అనేక సంవత్సరాల పాటు పార్లమెంటు, శాసనసభ సభ్యునిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివి. భారతదేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో పీవీ దూరదృష్టి గల నాయకత్వం కీలకపాత్ర పోషించింది. ఈ దేశ శ్రేయస్సు, అభివృద్ధికి బలమైన పునాది వేసింది అని అన్నారు. భారతదేశం ప్రపంచ మార్కెట్ దృష్టిలో పడింది పీవీ హయాంలోనే అని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. దేశం ఆర్థికాభివృద్ధి దిశగా కొత్త అడుగులు వేసింది కూడా ఆయన పాలనలోనే అని వివరించారు. విదేశాంగ నిపుణుడిగా, విద్యా రంగ కోవిదుడిగా పీవీ అందించిన సహకారం భారతదేశాన్ని సాంస్కృతికంగా, మేథో పరంగా సుసంపన్నం చేసిందని కీర్తించారు.



**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందన**

భారత మాజీ ప్రధాని, బహుభాషా కోవిదుడు, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకు కేంద్రం భారతరత్న ప్రకటించడంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పీవీకి భారతరత్న ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందన**

పీవీ నరసింహా రావుకు భారతరత్న ప్రకటించడం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి కేసీఆర్ ట్వీట్ చేశారు. మాజీ ప్రధాని పీవీకి భారతరత్న ప్రకటించడం పట్ల ఎక్స్ వేదికగా కేసీఆర్ మోదీకి ధన్యవాదాలు తెలిపారు. పీవీ నరసింహా రావుకు భారతరత్న ఇవ్వాలనే ప్రధాని మోదీ నిర్ణయం తెలంగాణ ప్రజలకు ఎంతో షంతోషాన్ని కలిగించింది అని కేసీఆర్ పేర్కొన్నారు.

## సోషల్ మీడియా పోస్టుల జవాబుదారికి చట్టాల రూపకల్పన

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 09 (తీన్మార్ న్యూస్): సోషల్ మీడియా మాధ్యమాలైన ఫేస్బుక్ , ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, యూట్యూబ్ మొదలైన వాటిలో ఇష్టం వచ్చినట్లు తప్పుడు సమాచారం, నకిలీ వార్తలను పోస్ట్ చేస్తే కఠిన చర్యలు తీసుకునేలా, వాటికి జవాబుదారీగా ఉండేలా ప్రభుత్వం చట్టాలను తీసుకువస్తుందని ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ శుక్రవారం రాజ్యసభకు పేర్కొన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడిన ఆయన ఇటీవల కాలంలో సామాజిక మాధ్యమాలలో తప్పుడు వార్తలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయని తెలిపారు. కాబట్టి దీనిని కట్టడి చేయడానికి మధ్యవర్తిత్వ నిబంధనలను సవరిస్తున్నట్లు తెలిపారు. చాలా సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు సురక్షితంగా మార్చడానికి అందరితో సంప్రదింపులు జరుపుతున్నామని అశ్విని వైష్ణవ్ తెలిపారు.మరోక ప్రశ్నగా సమాధానంగా మాట్లాడుతూ, నకిలీ పోస్ట్‌లను తొలగించడంలో ఆయా సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఇంకా డిజిటల్ ఎకనామి సిస్టం కోసం ఒక సంస్థాగత ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిస్తున్నాము అని తెలిపారు. ఇంకా వాటిలో మూడు భాగాలు ఉన్నాయి %--% మొదటిది కొత్త చట్టాలను కలిగి ఉంది. టెలికాం బిల్లును, వ్యక్తిగత డిజిటల్ డేటా రక్షణ బిల్లును ఈ సభ ఆమోదించింది అని పేర్కొన్నారు. మరొక బిల్లు గురించిన ప్రక్రియ నడుస్తుందని అన్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌కు నుంచి ఎదురయ్యే ప్రతికూల సమస్యలను పరిష్కారాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది గుర్తు చేశారు. దీని కోసం మరింత కఠిన చట్టాలను రూపొందించుకోవాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.

**వాడి వేడిగా 2వ రోజు అసెంబ్లీ సమావేశం**

హైదరాబాద్, ఫిబ్రవరి 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ సమావేశం రెండో రోజు వాడివేడిగా నడిచింది. అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం జరిగింది. ప్రగతి భవన్ కంచెలు తీసి అసెంబ్లీ ముందు మాత్రం మూడు వేల మంది పోలీసులను పెట్టారు.. ఇదేనా మార్పు.. అంటూ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. వంద ఎకరాల అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములపై విద్యార్థులు ఆందోళన చేస్తే పోలీసులు కొట్టారు, ఇదేనా మార్పు అంటే, మార్పు అంటే నంబర్ ప్లేట్లు మార్చడం కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని సూచించారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఎరికైనా రూ.10 లక్షలు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో రైతు ఆత్మ హత్యలు లేకుండే రైతు భరోసా వేస్తం అన్నారు. రెండు లక్షల ఋణ మాఫీ ఒకే సారి చేస్తాం అన్నారు.. ఏమైందని ప్రశ్నించారు. కౌలు రైతుల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదన్నారు. రైతు భరోసా ఎందుకు ఇస్తలేరని ప్రశ్నించారు. బెదిరిస్తున్నరు సీఎంను ప్రసన్నం చేసుకునేందుకు మంత్రుల తాపత్రయం పడుతున్నారని పల్లా చెప్పుకొచ్చారు. గవర్నర్ ప్రసంగంలో అరచేతిలో వైకుంఠం చూపించారన్నారు. మేనిఫెస్టోలోని అంశాలు గవర్నర్ ప్రసంగంలో లేవని, హామీ ఊసే లేదన్నారు. ప్రగతి భవన్ గతంలో కూడా ప్రజా భవనేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రగతి భవన్‌లో ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు తీర్చింది ప్రగతి భవనే అన్నారు. సీఎం రేవంత్ కనీసం వారానికి ఒక్కసారి కూడా ప్రజావాణికి హాజరుకాలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల గురించి కాంగ్రెస్ గొప్పగా చెప్పుకుంటుందని, గవర్నర్ ప్రసంగంలో కూడా అబద్ధాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం ను నిలదీయాలి, నిధుల కోసం డిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంతో లోపయికారి ఒప్పందం చేసుకుంటే తెలంగాణ సమాజం సహించదన్నారు. కేసీఆర్ పోరాటం చేసిన తర్వాత తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వలేదని స్పష్టం చేశారు. మేము తిట్టడం లేదు, తెలంగాణ ఎలా వచ్చింది చెబుతున్నామన్నారు. పల్లా వ్యాఖ్యలకు మంత్రి పొన్నం కౌంటర్ ఇచ్చారు. మీరు మైండ్ సెట్ మార్చుకోండి, ఇంకా మీరు అధికారంలో ఉన్నారని అనుకుంటున్నారని పొన్నం అన్నారు. ఆర్టీసి ఉద్యోగులు ధర్నా చేస్తే బీఆర్ఎస్ సర్కార్ అప్పుడు పట్టించుకోలేదని గుర్తు చేశారు. 21 మంది ఆటో డ్రైవర్ లు ఆత్మ హత్యలు చేసుకున్నారు అని సభను తప్పు దారి పట్టిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ఉచిత బస్సు ప్రయాణం వ్యతిరేకిస్తున్నారా.. అని ప్రశ్నించారు. చాలన్ పేరుతో ఆటో వాళ్ళను వేధించింది మీరు అని గుర్తు చేశారు. బస్సు దగ్గరికి ఆటో లోనే వచ్చేది, మహిళలకు ఉచిత బస్సు వద్దా చెప్పండని ప్రశ్నించారు. బెంజ్ కార్లో తిరిగే మీరు ఇప్పుడు ఆటో ఎక్కారూ.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యూడల్స్ మీరు.. ఇప్పుడు ఆటో ఎక్కారు అంటూ మండిపడ్డారు. ఆటో కార్మికులను రెచ్చగొట్టొద్దు.. ఆత్మహత్యలకు ప్రోత్సహించెట్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ సొమ్ము అంతా వరంగల్ లో ఒకరు.. కరీంనగర్ లో ఒకరు.. ఆర్మూర్ లో ఒకరు అనుభవిస్తున్నారని పొన్నం మండిపడ్డారు.

## దేశవ్యాప్తంగా 97 కోట్ల మంది ఓటర్లుగా నమోదు

*నమోదిత ఓటర్లలో 6% పెరుగుదల, ఎక్కువ మంది ఓటర్లు మహిళలే*

*ప్రపంచంలోనే అతిపెద్ద ఓటర్ల నమోదుగా ఈసీఐ వెల్లడి*




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 09 (తీన్మార్ న్యూస్): దేశంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు దేశవ్యాప్తంగా దాదాపు 97 కోట్ల మంది ఓటర్లు నమోదు చేసుకున్నారని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) శుక్రవారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించింది. ఎన్నికల కమిషన్ దీనిని ప్రపంచంలోనే అతిపెద్ద ఓటర్ల నమోదుగా పేర్కొంది. 2019 నుండి నమోదిత ఓటర్లలో ఆరు శాతం పెరుగుదల కనిపించిందని, ఎక్కువ మంది ఓటర్లు మహిళలు, యువత మరియు దివ్యాంగుల వర్గానికి చెందినవారని ఈసీ తెలిపింది. ఈసీఐ తన అధికారిక ప్రకటనలో నెలరోజులపాటు జరిగిన ఇంటెన్సివ్ స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 (%వా=% 2024)లో మహిళా ఓటర్ల నమోదు పురుష ఓటర్లను అధిగమించిందని పేర్కొంది. కమిషన్ డేటాలో 18 నుండి 29 సంవత్సరాల వయస్సు గల రెండు కోట్లకు పైగా యువ ఓటర్లు జోడించబడ్డారు. ఎలక్టోరల్ రోల్‌ల నిరంతర నవీకరణలో అర్హులైన నమోదుకాని పౌరులు ఇప్పటికీ ఓటరుగా నమోదు చేసుకోవచ్చని కమిషన్ కోరింది.

## విడుదలైన గ్రూప్-4 ఫలితాలు

**మెరిట్ జాబితా విడుదల చేసినట్లు టీఎస్‌పీఎస్సీ వెల్లడి**

**త్వరలో విడుదలచేయనున్న ధ్రువపత్రాల వెరిఫికేషన్‌కు ఎంపికైన వారి వివరాలు**




హైదరాబాద్, ఫిబ్రవరి 09 (తీన్మార్ న్యూస్): గ్రూప్-4 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. మెరిట్ జాబితా విడుదల చేసినట్లు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. గ్రూప్-4 కింద 8,180 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. 7,26,837 మందిని మెరిట్ జాబితాలో పేర్కొన్నారు. ధ్రువపత్రాల వెరిఫికేషన్‌కు ఎంపికైన వారి వివరాలు త్వరలో వెల్లడిస్తామని టీఎస్‌పీఎస్సీ తెలిపింది. గతేడాది జులైలో గ్రూప్-4 రాతపరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ర్యాంకులు చూసుకోవాలని టీఎస్‌పీఎస్సీ సూచించింది.

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

హైదరాబాద్, ఫిబ్రవరి 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు ప్రారంభమయ్యాయి. గవర్నర్ ప్రసంగానికి ఎమ్మెల్యే వేముల వీరేశం ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని యన్నెం శ్రీనివాస్ రెడ్డి బలపరిచారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఏసీ ఎజెండాను ప్రవేశపెట్టనున్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అసెంబ్లీలో వెల్లడించారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు అందజేస్తామని హామీ ఇచ్చామని తెలిపారు. ఈ మాటకు కట్టుబడి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వచ్చే బడ్జెట్‌లో దీనిని కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిపై సలహాలు సూచనలు ఇస్తే స్వీకరిస్తామని తెలిపారు.

## టిఎస్ ఈసెట్, లాసెట్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఉన్నత విద్యామండలి ఈసెట్, లాసెట్ షెడ్యూల్‌ని విడుదల చేసింది. ఫిబ్రవరి 14న ఈసెట్ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు ప్రకటించింది. ఈనెల 15 నుంచి ఏప్రిల్ 16 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. రూ.500 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 22 వరకు, రూ.1000 చెల్లిస్తే ఏప్రిల్ 28 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే1 నుంచి విద్యార్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, 6న ఈసెట్ పరీక్ష నిర్వహించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఈ నెల 28న లాసెట్ నోటిఫికేషన్ విధులకానుండి ఈనెల 28న లాసెట్ నోటిఫికేషన్ వెలువడనుంది. మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. జూన్ 3న ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం పరీక్షలు నిర్వహించనున్నారు.

## తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు చెరిపివేయడం ఎవరితరం కాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు. చేరపడం ఎవరితరం కాదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటెరియట్ రూపంలో ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్ లోనే మీ (సీఎం) వెనుకాలనే ఠీవిగా ఉందని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణ లో ఎక్కడికి వెళ్లినా, ఢిల్లీ వెళ్లినా కేసీఆర్ అనే లెజెండ్ ఆనవాళ్లు మీ కంటే ముందే ఉంటాయని అన్నారు. కాంగ్రెస్ చెరిపి వేయాలనుకున్న భగత్ సింగ్, నేతాజీ సుభాష్ చంద్ర బోస్, సర్దార్ పటేల్, అంబేద్కర్, పీవీ మొదలైన వారి ఆనవాళ్లు ఎవరూ చేరిపేయలేక పోయారని గుర్తు చేశారు. గాంధీ, నెహ్రూ ఆనవాలు 75 ఏళ్లు అయినా ఎవరూ చెరిపేయలేకపోయారని, కేసీఆర్ ఆనవాళ్లు తెలంగాణలో చెరిపి వేయడం ఎవరితరం కాదని అన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# మురుగునీటి పరీక్ష ద్వారా వైరస్ అంచనా!

కరోనా మహమ్మారిని పూర్తిగా నిర్మూలించడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చని తెలుస్తోంది. థాయ్‌లాండ్ గుహ లోని గబ్బిలాల్లో కరోనాకు చెందిన కొత్తవైరస్ ఉన్నట్టు ఇటీవలనే బయటపడగా, చైనాలో మలేషియన్ పాంగోలిన్స్ (అలుగు)లో జిఎక్స్ పి2వి మ్యుటేడెడ్ వెర్షన్‌పై ప్రయోగాలు జరుగుతుండడం, దీని మరణాల రేటు 100 శాతం ఉన్నట్టు తెలియడం ప్రపంచ దేశాలకు ఆందోళన కలిగిస్తోంది. ఇక మన దేశంలో కరోనా మహమ్మారిని పూర్తిగా నిర్మూలించాలని భారీ ఎత్తున ఒకవంక పరీక్షలు జరుగుతున్నా మరోవంక కరోనాకు చెందిన కొత్త వేరియంట్లు పుట్టుకొస్తున్నాయి. అలాగే వ్యాక్సిన్లు అందిస్తున్నా ఏదో ఒక చోట కేసులు బయటపడుతున్నాయి. ప్రభుత్వం వెల్లడిస్తున్న గణాంకాలు ఒకలా ఉంటే, క్షేత్ర స్థాయిలో డేటా మరోలా ఉంటోంది. వ్యాధికారక బ్యాక్టీరియా, వైరస్ లేదా ప్రోటోజోవా తదితర రోగకారక క్రిముల మూలాలు రోజుల కొలదీ మురుగునీటిలో పొంచి ఉండి మను గడ కొనసాగిస్తుంటాయి. వివిధ రకాల ఈ వ్యాధికారిక క్రిముల గుట్టు కనుగొనడానికి వ్యర్థ జలాల ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ లేదా పర్యావరణ పర్యవేక్షణ ఎంతో దోహదం చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ప్రజల నివాస ప్రాంతాల్లో వాడుక నీరుగా ప్రవహించే మురుగు నీటిని ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా పరీక్షిస్తే వీటి వ్యాప్తి ఏ స్థాయిలో ఉందో నికరంగా తెలుస్తుందని పరిశోధకులు సూచిస్తున్నారు. దీనికి పెద్ద ఎత్తున నిధులు వెచ్చించడం కానీ లేబొరేటరీ వంటి భారీ పరికరాల అవసరం కానీ అంతగా ఉండదు. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఈ విధానం ఎంతో మేలు చేస్తుంది. ఈ బ్యాక్టీరియా ఉనికిని లేబొరేటరీ పరీక్షల ద్వారా తెలుసుకోడానికి ముందు ప్రజల వాడుక మురుగు నీటిని పరీక్షిస్తే ఆయా ప్రాంతాల్లో వైరస్ ఉనికి ఏ స్థాయిలో ఉందో ప్రాథమికంగా తెలుస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. పోలియో వైరస్‌ను కనుక్కోడానికి దాదాపు ప్రతి దేశం లోనూ ఇదే పద్ధతిని కొన్ని దశాబ్దాలుగా వినియోగించడం పరిపాటిగా సాగుతోంది. మానవ మలినాల మురుగు నీటి నుంచి పోలియోను కచ్చితంగా కనుక్కోగలిగినప్పుడు ఇతర వ్యాధి కారక బ్యాక్టీరియా లేదా వైరస్‌ను కనుక్కోగలగడం ఏమంత కష్టం కాదని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. సార్క్ కొవిడ్ 2 వైరస్ నుంచి కొత్త వేరియంట్ల వరకు వీటి వ్యాప్తిని కనుక్కోడానికి మురుగు నీటి నమూనాల పరీక్ష ఉపయోగపడుతోందని రెండేళ్ల క్రితమే నిర్ధారణ అయింది. ఉదాహరణకు బెంగళూరులోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఫర్ జెనెటిక్స్ అండ్ సొసైటీ (టిటిఐజిఎస్) చాపకింద నీరులా విస్తరిస్తోన్న ఎక్స్ బిబి. 1.16 ఒమిక్రాన్ వేరియంట్‌ను 2022లో బెంగళూరు నగరంలో కనుగొనగలిగారు. 2022 డిసెంబర్ 25న ఎక్స్ బిబి. 1.16 ఒమిక్రాన్ జన్యుశ్రేణిని దేశంలో కనుగొనగా, 2022 డిసెంబర్ 1 నుంచి 2023 ఏప్రిల్ 8 వరకు 2856 జన్యుశ్రేణుల ద్వారా ఈ వైరస్ మూలాలను పుణె బిజె మెడికల్ కాలేజీకి చెందిన పరిశోధక బృందం కనుగొనగలిగింది. ఆ సంవత్సరం ఫిబ్రవరిలో 9.3 శాతం వరకు ఉన్న ఈ వైరస్ ఏప్రిల్ మొదటి వారానికి 79.17 శాతానికి పెరిగింది. మార్చి నుంచి ఏప్రిల్‌లో 12,591 వరకు ఈ వైరస్ కేసులు పెరగ్గా, రోజువారీ పాజిటివ్ రేటు 4.39% వరకు ఉన్నట్టు ఆర్‌టి పిసిఆర్ పరీక్షల ద్వారా తేలింది. దీనికి భిన్నంగా పర్యావరణ పర్యవేక్షణలో భాగంగా బెంగళూరులోని 28 సూయెజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నుంచి టాటా ఇన్‌స్టిట్యూట్ ఫర్ జెనెటిక్స్ అండ్ సొసైటీ (టిఐజిఎస్) నమూనాలను సేకరించి పరీక్షించింది. దీంతో బెంగళూరు నగరంలో వైరస్ వ్యాప్తి నికరంగా ఏస్థాయిలో ఉందో తేలింది. 28 సూయెజ్ ప్లాంట్ల నుంచి వారానికి ఒకసారి ఒక నమూనా వంతున సేకరించి పరీక్షించారు. మురుగునీటిలో పొంచి ఉన్న వైరస్ ఆర్‌ఎన్‌ఎ పోగులు మార్చి మొదటి నుంచి పెరుగుతూ ఏప్రిల్ 1 నాటికి అత్యంత గరిష్ఠ స్థాయికి చేరాయని బయటపడింది. ఈ స్థాయిలో ప్రతి మిల్లీలీటరు మురుగునీటిలో 80,000 వైరస్ కాపీలు కనిపించడంతో బెంగళూరు నగరం మట్టుకు కొన్ని వేలమంది వైరస్ బాధితులయ్యారని నిర్ధారణ అయింది. తాము మురుగునీటిలో వైరస్‌తాలూకు ఆర్‌ఎన్‌ఎ పోగులు మాత్రమే కనుగొన్నాం తప్ప వైరస్ పోగు కాదని టిఐజిఎస్ డైరెక్టర్ రాకేష్ మిశ్రా వెల్లడించారు. ఒకరికి సోకితే 10 మిలియన్ కాపీలను వ్యాపింప చేస్తారని అంచనాగా చెప్పారు. ప్రతి ప్లాంట్‌లో ప్రాసెస్ చేసిన మురుగునీటి పరిమాణాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఎంత మందికి వైరస్ సోకిందో సులువుగా లెక్కగట్టవచ్చు. దీన్ని బట్టి 2022 జనవరిలో కొవిడ్19 వేవ్ ఉధృతంగా వ్యాప్తి చెందడానికి బిఎ. 1,బిఎ. 2 ఒమిక్రాన్ వేరియంట్లు దోహదం చేశాయని పరిశోధకులు వివరించారు. దేశం మొత్తం మీద 2022 మార్చి ఏప్రిల్ మధ్య కాలంలో ఎక్స్ బిబి. 1.16 ఒమిక్రాన్ వ్యాప్తి చాలా జోరుగా సాగింది. బెంగళూరు నగరం మొత్తం మీద ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఉన్నందున, నగరంలో ఏ ప్రాంతంలో వైరస్ బాధితులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారో వైరస్ సంఖ్యను బట్టి చెప్పవచ్చని డాక్టర్ రాకేష్ మిశ్రా చెప్పారు. మురుగునీటి పరీక్ష నగరంలో ఇన్‌ఫెక్షన్ల మౌలిక చిత్రాన్ని చెప్పగలుగుతుంది. దీని బట్టే పౌర పాలనా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయవచ్చు. బయటపడకుండా అంతర్లీనంగా ఏ కొత్త వైరస్ వ్యాపించినా మురుగునీటి పరీక్షతోనే దాని ఉనికి తెలిసిపోతుంది. రోజువారీ పరీక్షలతో నిమిత్తం లేకుండా, లక్షణాలు కనిపించినప్పటికీ పరీక్షలు చేయించుకోడానికి కొందరు వెనుకాడుతుంటారు. పైకి కనిపించని (అసింప్టమేటిక్) లక్షణాలతో కొందరుండగా, కొన్ని లక్షణాలు మాత్రమే కనిపించే (ఒలిగోసింప్టమేటిక్ ) కేసులు కూడా ఉంటున్నాయి. ఈ పరిస్థితుల్లో వ్యర్థ జలాల పరీక్ష అన్నది పర్యావరణ పర్యవేక్షణలో అత్యంత కీలకమైనది. దీనివల్ల ఒనగూడిన పెద్ద ప్రయోజనం ఏమంటే వైరస్ సోకిన వారు పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవడం కానీ, పరీక్ష సౌకర్యాలు కల్పించవలసి రావడం కానీ అక్కర లేదు. అలాగే మురుగునీటిలో ఆర్‌ఎన్‌ఎ పోగుల్ని పరీక్షించడం కూడా సులువే. కరోనా మహమ్మారి ముమ్మరంగా వ్యాపిస్తున్న సమయంలో అభివృద్ధి చెందిన దేశాల పరిశోధకులు వ్యర్థ జలాల పరీక్షల ద్వారా మంకీపాక్స్, ఇన్‌ఫ్లుయెంజా, కలరా వంటి వ్యాధుల ఉనికిని తెలుసుకోగలిగారు. గత ఏడాది నవంబర్‌లో జర్నల్ సైన్స్ ట్రాన్స్‌లేషనల్ మెడిసిన్‌లో ప్రచురించిన పరిశోధన పత్రంలో అమెరికాకు చెందిన పరిశోధకులు డెంగ్యు, మలేరియా, జికా, టైఫాయిడ్ తదితర వైరస్‌లను కనుక్కోడానికి వ్యర్థ జలాల పరీక్షలను ముమ్మరం చేయడం అత్యంత అవసరమని ప్రతిపాదించారు.

# గావ్ చలో అభియాన్ కార్యక్రమం

**– పాల్గొన్న పెబ్బేరు బిజెపి మండల అధ్యక్షుడు భగవంతు యాదవ్**



పెబ్బేరు, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): పెబ్బేర్ రూరల్ మండలం సుగూరు గ్రామంలో నెంబర్లు 213 214 215 లో గావు చలో అభియాన్ కార్యక్రమంలో పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు బిజెపి మండల అధ్యక్షుడు భగవంతు యాదవ్ మండల ఉపాధ్యక్షులు దేవేందర్ నాయుడు మండల కార్యదర్శి జగదీష్ బూత్ అధ్యక్షులు కరుణాకర్ యశ్వంత్ నరేష్ ఇంటింటికి తిరిగి కేంద్రంలో నరేంద్ర మోడీ పాలనలో ఆయుష్మాన్ భారత్ ఆవాస్ యోజన పీఎం విశ్వకర్మ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అర్హులు అయిన మహిళలందరికీ ఉచితంగా ఉజ్వల సిలిండర్ల పంపిణీ దేశంలో రైతులందరికీ సంవత్సరానికి రూ. 6000/- చొప్పున రైతులకు పీఎం కిషన్ నిధి కింద కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని రూ. 500/- సంవత్సరాల నుండి కలలు కన్నా భారత ప్రజల ఆశ అయోధ్యలో రామ మందిరం నిర్మాణం 370 జీవో తీసుకొచ్చి జమ్మూ కాశ్మీర్ ప్రజలకు విముక్తి కలిగించడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగిందని భారతదేశానికి మరోసారి నరేంద్ర మోడీ కావాలని దేశ ప్రజలు కోరుతున్నారని ఈరోజు ప్రపంచ దేశాల ప్రజలు మా దేశంలో నరేంద్ర మోది లాంటి సేవ చేయడానికి పిఎం కావాలని కోరుకుంటున్నారని భారతదేశాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన నరేంద్ర మోడీ గ ప్రపంచ దేశ ప్రజలు ఆదర్శంగా తీసుకుంటున్నారని వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం వచ్చేవరకు పోరాడుదాం

**– కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి**
**– బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్**



జవహర్ నగర్, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): కార్మికులకు కనీస వేతనం వచ్చేదాకా పోరాడాలని బికేమీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్ అన్నారు.

కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తున్న బిజెపి వైఖరిని ప్రజా క్షేత్రంలో తరిమి కొట్టాలని తోటపల్లి శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దళిత సంక్షేమ భవన్లో జరిగిన సమావేశంలో ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్ ను విజయవంతం చేయాలని, ప్రతి కార్మికునికి కనీస వేతనం 26,000 చెల్లించాలని, అలాగే పని గంటలు రోజుకు 8 గంటలు మాత్రమే ఉండాలని, 4 కోడ్ లను రద్దు చేయాలని, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కార్పొరేట్ కంపెనీలు చేస్తున్న మోసాలను అరికట్టాలని, దేశవ్యాప్తంగా చేస్తున్న కార్మిక సమ్మె గ్రామీణ భారత్ ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అనురాధ, దర్శనం యాదగిరి, శివ నారాయణ, ప్రవీణ్, అంబాల ఎల్లయ్య, నరసింహ, స్వరూప, ఆంజనేయులు, ముత్తయ్య, లక్ష్మయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు




యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్):రాయగిరి శివారులో గల యూనిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో శుక్రవారం రోజున స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ స్వపరిపాలన దినోత్సవ సందర్భంగా బి ఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులుగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ ఎ. ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేసి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ఏవో సునీత, మరియు బోధన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



రాజాపేట, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల బిఆర్ఎస్ నాయకులు తాహసిల్దార్ దామోదర్ కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అహర్నిశలు కష్టపడి అప్పటి వైద్యశాఖ మంత్రి సహకారంతో యాదాద్రి జిల్లాకు వైద్య కళాశాల మంజూరి అయిందని దీనికోసం సుమారు 182 కోట్ల నిధులు కూడా ఉన్నవన్నారు. ఎన్నికల కోడ్ రావడం వల్ల శంకుస్థాపన కార్యక్రమం లేట్ అయిన సందర్భంగా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి కళాశాలను వేరే జిల్లాకు తరలించకపోవడం అనే ప్రయత్నాలు చేస్తుందని దీన్ని నిరసిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన సెగలు తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా రాజాపేట మండల నాయకులు కూడా తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, మండల పార్టీ ప్రెసిడెంట్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, సట్టు తిరుమలేష, పల్లె సంతోష్ గౌడ్, జస్వంత్, గుర్రం నరసింహులు, కటకం స్వామి, ఎడ్ల రామచంద్రారెడ్డి, మిట్ట కార్తీక్, బిల్లకుదురు రాజు, మంత్రాల సుమన్, గజ్జల రాజు, కర్రె కనకయ్య, వెల్మ రాజు, గౌరా వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# తై బజార్ వేలం

**– రూ. 43.10 లక్షలు పలికిన తైబజార్ వేలం**




నాగారం, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ జి.రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో తైబజార్ వేలం పాట, చికెన్, మటన్ షాపులలో వ్యర్థాలను సేకరించి వేలం పాట నిర్వహించారు.

ఈ వేలం పాటలో తైబజార్ వేలం రూ. 43.10 లక్షలు పాడి ఎన్.కృష్ణారావు దక్కించుకున్నారు. చికెన్, మటన్ వ్యర్థాలను సేకరించేవారు రూ. 5.12 లక్షల షేక్ చంద్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేలంపాట దక్కించుకున్న వారికి మున్సిపల్ చైర్మన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్ర కుమార్, కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, భారాస నాయకులు, వేలంపాట దారులు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 11 న గురుకుల ప్రవేశ పరీక్ష




యాచారం, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 5వ తరగతి 2024-2025 ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ యాదయ్య తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్లను ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. హాల్ టికెట్లలో టి ఎస్ డబ్ల్యు గురుకుల స్కూల్ శంషాబాద్ అని ఉంటే యాచారం మండల కేంద్రంలో డేవిడ్ మెమోరియల్ కళాశాలకు హాజరవ్వాలని, ఉ. 11 నుంచి మ. 1 గంట వరకు పరీక్ష ఉంటుందని అన్నారు. 1 నిమిషం లేట్ అయినా అనుమతి ఉండదని తెలిపారు.

# నూతన ఎస్సైని కలిసిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు



దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనాపురం మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శేఖర్ రెడ్డి ని మండల బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మండలం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర సెక్రెటరీ చిన్న కురుమన్న, మదనాపురం మండల అధ్యక్షులు బురాన్, మండల ట్రెజరర్ బాలయ్య, మండలం ప్రధాన కార్యదర్శి చింతకాయల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మాల్ గ్రామ అభివృద్ధి కి రూ. 25 లక్షలు మంజూరు



**– హర్షం వ్యక్తం చేసిన మాజి సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్**

యాచారం, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, మాల్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కి సిసి రోడ్లు నిర్మాణానికై ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి రూ. 25 లక్షలు మంజూరు చేయడం తో మాజి సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్ హర్షం వ్యక్తం చేసి, ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు త్వరలోనే సిసి రోడ్లు రెండు మూడు రోజుల్లో ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయం గ్రామ ప్రజలకు సంతోషకరమైన విషయం అని అన్నారు.

# సైన్ సెమినార్ లో మదర్ థెరిస్సా విద్యార్థి కి రాష్ట్ర మొదటి బహుమతి



భువనగిరి టౌన్, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): రాష్ట్ర స్థాయి సైన్ సెమినార్ లో భువనగిరి పట్టణ నికి చెందిన మదర్ తెరిస్సా స్కూల్ 9 క్లాస్ శ్రయ కు రాష్ట్ర స్థాయి లో మొదటి స్థానం రావడం తో ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండ్ సి.సురేష్ విద్యార్థి కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితం లో ఉన్నత స్థాయి చేరాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గున్నారు.

# విద్యార్థుల మరణాల పై విచారణ వేగవంతం చేయాలి

**– యాదవ విద్యా వంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్**

భువనగిరి టౌన్, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): ఇటీవల ఆత్మహత్యలకు గురైన మైనర్ విద్యార్థులు భవ్యశ్రీ, వైష్ణవి మరణాలవిచారణ వేగవంతం చేసి, కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర లకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల ఆత్మహత్యలకు పాల్పడిన కోడి భవ్య శ్రీ, గాదె వైష్ణవి లకు ప్రభుత్వం నుంచి రావలసినటువంటి





ఎక్స్గ్రేషియా వెంటనే ఇప్పించాలని, మరణాలపై ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, జిల్లా నాయకులు వేల్పుల యాదమల్లయ్య, వడిచెర్ల కృష్ణ యాదవ్, యాదవ సంఘం జిల్లా నాయకులు ఊదర నరసింహ యాదవ్, కడారి మల్లేష్ యాదవ్, దేగల అంజయ్య యాదవ్, మూటకొండూరు మండల అధ్యక్షులు మాధరబోయిన నరేష్ , జిల్లా ఉపాధ్యక్షులు రాజు, రాసాల లింగస్వామి, బీబీనగర్ మండల అధ్యక్షులు సాయికుమార్ యాదవ్, వలిగొండ మండల అధ్యక్షులు వనగంటి వెంకటేశ్ యాదవ్, రాసాల వినోద్ యాదవ్, బీన బోయిన కుమార్ యాదవ్, మేకల బాలు యాదవ్, గుండె బోయిన శంకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16 సమ్మె జయప్రదం చేయండి

**– పవర్లూమ్ యజమానులకు సమ్మె నోటీస్**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగు కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బందులో పవర్లూమ్ కార్మికులందరూ పాల్గొంటున్నారని నల్లగొండ జిల్లా పవర్లు వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చెరుపల్లి శ్రీనివాస్ కు శుక్రవారం తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేశారు.

ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పవర్లూమ్ కార్మికుల సంక్షేమానికి పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ పవర్లూమ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని పవర్లూమ్ కార్మికులకు 125 గజాల ఇంటి స్థలం, వర్క్ షెడ్డు 50 శాతం సబ్సిడీతో నాలుగు



పవర్లూమ్స్ ఇప్పించి కార్మికుడిని యజమానిగా చేసే సిరిసిల్ల ప్యాకేజీని రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16 సమ్మె సందర్భంగా జరిగే సభలో పవర్ లూమ్ కార్మికులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పెండెం రాములు, జిల్లా కోశాధికారి గంజి నాగరాజు, పద్మ నగర్ ఏరియా కార్యదర్శి సూరపల్లి భద్రయ్య, ఐడిఏ ఇండస్ట్రియల్ ఏరియా కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు, నిమ్మలకోటి సైదులు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా యాదాద్రి మేడారం జాతర పనులు





రాజాపేట, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): మండలంలోని చల్లూరు గ్రామంలో యాదాద్రి మేడారం జాతర పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సమ్మక్క – సారక్క ల గద్దెల నిర్మాణంతో పాటు, విద్యుత్ దీపాల ఏర్పటు, ఆలయ పరిసరాల్లో పనులను చేపడుతున్నారు. యాదాద్రి మేడారం సమ్మక్క– సారలమ్మ జాతర ఈ నెల 21న సారలమ్మ గద్దె పైకి, 22న సమ్మక్క గద్దె పైకి తీసుకురానున్నట్లు, 23 న వనదేవతల కు భక్తుల మొక్కులు చెల్లించుకొనున్నట్లు చెప్పారు. 24న సమ్మక్క – సారక్క ల వన ప్రవేశం జరుగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. యాదాద్రి మేడారం కు వచ్చే భక్తులకు పొట్టి మర్రి నుండి ఉచిత ఆటో సర్వీస్ ఏర్పటు చేయనున్నట్లు, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు.

# కేంద్ర బిజెపి కార్పొరేట్ - మతతత్వ విధానాలను వ్యతిరేకం

**– మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న జాతీయ సమ్మె**

**– గ్రామీణ బంద్ జయప్రదం చేయండి**

**– కేంద్ర కార్మిక సంఘాల పిలుపు**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయుటకు సిఐటియూ, ఏఐటియూసి, ఐఎన్ టియుసి, బిఆర్ టియు, ఐఎఫ్టియు, ఉద్యోగ సంఘాలు జాయింట్ సమావేశం శుక్రవారం నల్లగొండలో ఐఎన్టియుసి కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఐఎన్ టియుసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య లు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. "కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న రైతాంగ కార్మిక వర్గం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందింది. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేశారు. ప్రజల పైన పన్నుల భారం 253% పెంచారు. ప్రభుత్వ రంగ సంస్థలను సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిస్తూ జాయింట్ ప్లాట్ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఉద్యోగ సంఘాలు కిసాన్ మోర్చా రైతు సంఘాలు ఈ సమ్మెలో భాగస్వామ్యంగా ఉన్నాయి. ఈ సమ్మెను నల్లగొండ జిల్లాలో అన్ని మండల, పట్టణ కేంద్రాలలో, పారిశ్రామిక




వాడల్లో, గ్రామీణ ప్రాంతాలలో సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు, రైతు సంఘాలు కలిసి ఈనెల 14వ తేదీన సమ్మె జయప్రదం కోసం మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. 16వ తేదీన పనులు బందు చేసి పరిశ్రమలు బందు చేసి సెక్టోరియల్ సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిస్తున్నాయి. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కనీస వేతనాలకు స్వస్తి పలికి, సమ్మెలను నిషేధించి, కార్మికుల శ్రమ దోపిడీ దోచిపెట్టడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది పై విధానాలను వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా 16వ తేదీన అనుబంధ రంగాల రాజకీయాలకు అతీతంగా కార్మికులు ఉద్యోగులు ప్రజలు ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, ఐఎన్ టియుసి వర్కింగ్ అధ్యక్షులు మోహినోద్దీన్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్, బిఆర్టియు జిల్లా నాయకులు ఆర్ ఆచారి, ఐఎన్ టియూసి నాయకులు సుంకిషాల వెంకన్న, శంబిరెడ్డి, ఎ.రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో దోచుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే

**– ఇసుక మట్టి ప్రకృతి సంపద గుట్టలను ఏవి వదలలేదు**

**– బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో అవినీతి ఆకాశాన్నంటింది**

**– కాంగ్రెస్ పార్టీ హయాంలోని అభివృద్ధి**

**– ప్రతి గుంటకు ఎకరానికి సాగునీరు అందిస్తాం**

**– పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచందర్ రెడ్డి**

**– దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూధన్ రెడ్డి**

దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): అభివృద్ధి పేరుతో దోచుకున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అల ఇసుక మట్టి ప్రకృతి సంపద గుట్టలను ఏవి వదలకుండా అందిన కాడికి దేవరకద్ర ప్రజల సంపదను దోచుకున్నాడని పాలమూరు న్యాయ యాత్ర చేపట్టిన పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచందర్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి మదనపురం, అడ్డాకుల, మూసాపేట్, కొమ్మిరెడ్డి పల్లి గ్రామాల్లో చేపట్టిన పాలమూరు న్యాయ్ పాదయాత్ర, అనంతరం కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి దేవరకద్ర





నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోని అభివృద్ధి చేసి చూపిస్తామని, ప్రతి గుంటకు ఎకరానికి సాగునీరు అందిస్తాం తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. తెలంగాణలోని సంపదను అందినకాడికి కమిషన్ల పేరుతో దోచుకున్న సీఎం కేసీఆర్ కుటుంబం అభివృద్ధి పేరుతో నాటకాలాడుతున్నారని విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో కోరి కొనితెచ్చుకున్న తెలంగాణను అడ్డం పెట్టుకుని అందినంత మేర దోచుకున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో అవినీతి ఆకాశాన్నంటిందని, తిన్నదంతా కక్కిస్తామని అన్నారు. రెండు సార్లు అధికారం ఇస్తే బీఆర్ఎస్ ఏం చేసిందని ప్రశ్నించారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వొస్తే భూ మాఫియా లేస్తుందని ధరణి పోర్టల్ పేరుతో ఇళ్లు, వాకిళ్లు, భూములు లాక్కుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత ఆశలపై కేసీఆర్ సర్కారు నీళ్లు చల్లిందని అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని వందలకోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసిన ప్రజా ద్రోహులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా ఇంటర్ విద్యాధికారి

## డిఐఈఓ ను సస్పెండ్ చేయాలి

**– కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): జిల్లాలో ఇంటర్ విద్యా వ్యవస్థను డిఐఈఓ పూర్తి గా ప్రభుత్వ జూనియర్ కళాశాల మూత పడడానికి కంకణం కట్టుకున్నారని విధులు సక్రమంగా నిర్వహించలేని డిఐఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలని, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. డిఐఈఓ మూడు సంవత్సరాల కాలంలో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో సమస్యలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుచున్నయని ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ కళాశాలలో జరుగుతున్న ప్రాక్టికల్స్ పరీక్షలలో దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎగ్జామినర్ పరీక్షా ప్రారంభం అయిన గంటకు బాగా తాగి విధులకు హాజరు అయినారని సోషల్ మీడియాలో విస్తృతంగా వచ్చినప్పటికీ చర్యలు లేవని అన్నారు. ఆ పరీక్ష కు వచ్చిన ఎగ్జామినర్ ఏ కళాశాలలో పాఠాలు చెప్పకుండా ప్రాక్టికల్స్ ఎలా హాజరు అవుతారని ప్రష్ణించారు. డిండి వేంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు లేకుండా ప్రాక్టికల్స్ పెట్టి మార్కులు వేయడం జరిగిందని ఆరోపించారు. ఇలాంటి తప్పిదాలు చేస్తున్నా రని ఎక్కడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏదైనా సమస్య బహిర్గతం అవుతున్న ఆ సమస్య పై విచారణ బహిర్గతం అవుతుందని కావాలనే జాప్యం చేస్తూ వారిపై ఏ యాక్షన్ తీసుకోవడం లేదన్నారు. ఇది జగమెరిగిన సత్యం మాత్రం ఎవరికీ తెలియదన్నారు. ఈ విధంగా నల్లగొండ జిల్లా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూన్న నల్లగొండ జిల్లా అధికారి నైజంమన్నారు. నల్లగోండ జిల్లాలో దొంగ సర్టిఫికెట్లతో కొందరు ఉద్యోగులు రెగ్యులర్ అయ్యి విధులు నిర్వహిస్తున్నా వారి పైన ఏ చర్యలు లేవని అన్నారు. దీనివల్ల నిజమైన సర్టిఫికెట్లు ఉన్నవారు బదనామవుతున్నారని ఎంతో గొప్ప చదువులు చదివిన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని అవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జిల్లాలో తరచుగా ప్రభుత్వ కళాశాలలో జరుగుతున్న తగాదాలకు డీఐఈఓ ఓనే కారణంమనే ప్రచారం ఉందన్నారు. చిన్న చిన్న సమస్యలు ప్రారంభంలోనే పరిష్కరించక దానిని పెంచి తన స్వలాభం కోసం ఉపయోగించుకోవడం వల్ల ఇవ్వాలా జిల్లాలో ఒక ప్రిన్సిపాల్ సస్పెండ్ అయ్యాడని అన్నారు. జిల్లాలో ఎనిమిది కళాశాలలో లెక్చరర్లు పైన ప్రిన్సిపాల్ ల పైన బోర్డులో ఫిర్యాదులు చేయబడి ఉన్నాయని వీరు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏటేటా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థుల సంఖ్య పూర్తిగా పడిపోయిందని అన్నారు. అవసరం లేని చోట ఖాళీలకు అనుమతి రాయడం. ఏ సౌకర్యాలు లేని కనీస విద్యార్థులు లేని ఎన్నో కాలేజీలకు అనుమతిని ఇవ్వడం అంటే అవినీతికి పాల్పడుతున్నాడని అర్థం అవుతుందని అన్నారు. కాలేజీలు ఇరుకైన గృహంలో కాలేజీ నడపొద్దు అని ఉన్నా ఎలాంటి మునిసిపల్ అనుమతులు లేకున్నా ఫైర్ సేఫ్టీ లేకున్నా బహిరంగంగా అనుమతిని ఇస్తున్నాడని దీని వెనక పర్సంటేజీల బాగోతం ఉందని ప్రచారం జరుగుతుందన్నారు. పరీక్షల సమయంలో ఒకే సెంటర్ కు ఒకే లెక్చరర్ ను వరసగా డ్యూటీలు వేస్తున్నాడని తన అనుచరులకు కావలసిన చోట, తనకు గిట్టని వారికి మరొక చోట డ్యూటీలు వేస్తు వేధిస్తూన్నాదాని ఆరోపించారు. ప్రాక్టికల్ పరీక్షలలో అనేక కాలేజీలలో ల్యాబ్స్ లేకున్నా, వాళ్లు ప్రాక్టికల్స్ చేయించకున్నా వారిని ఎలా వదిలేస్తున్నాడని, దీని అంతర్యమేమిటో డిఐఓ చెప్పాలన్నారు. జిల్లాలో ఎక్కడా విజిట్ చేయకుండా నామమాత్రంగా తిరుగుతూ విద్యార్థుల్లోకానికి అన్యాయం చేస్తున్నాడని అన్నారు. జిల్లా ఇంటర్ విద్యా వ్యవస్థను అభాసు పాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నాడని, కొందరు సెలవులు పెట్టి, సస్పెండ్ కాగానే మెడికల్ సర్టిఫికెట్ సృష్టించి తప్పుడు రిపోర్టులు పెట్టడం అలవాటుగా మారిందన్నారు. ఉన్నతాధికారులకు ఇటి విషయం పరిశీలనలో ఉన్నదని, విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ఇలాంటి వారిని, వెంటనే విధుల నుంచి తొలగించి సమగ్ర విచారణ జరిపి నిజాలను తేల్చాలని గౌరవ జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి ను కోరారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని తెలియజేశారు. ఈ ప్రకటనలో పట్టణ కార్యదర్శి గాదె నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు రవీందర్, శ్యామ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పద వేషధారణలో కాలనీలలో గుర్తు తెలియని వ్యక్తి

**– పిల్లలు, పెద్దలు జాగ్రత్తగా ఉండాలని సూచన**

**– కనిపిస్తే సమాచారం ఇవ్వండి**

**– సామాజిక కార్యకర్త ఎన్. కిరణ్ జి పిలుపు**

గోదావరిఖని, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): స్థానిక విఠల్ నగర్ లో గత రెండు రోజులుగా మధ్యాహ్నం ఒక గుర్తు తెలియని వ్యక్తి స్త్రీ వేషం ధరించి నివాస గృహాల వెంబడి అనుమానంగా తిరుగుతున్నట్లు, ఒక ఇంటికి వెళ్లి పిల్లలతో అనుమానాస్పదంగా మాట్లాడుతున్నట్లు, అక్కడే ఉన్న నివాసగృహం కి అమర్చిన సీసీ కెమెరాలు పట్టుబడ్డాడు. ఈ విషయం పై స్థానికులు భయాందోళన గురవుతున్నారు. గోదావరిఖనిలో పిల్లలను ఎత్తుకుపోయే ముఠా ఒకటి దిగింది అని ప్రచారం జరుగుతున్న వేల ఈ వ్యక్తి ఆ ముఠాకు చెందిన వాడే అని ప్రజలు భయపడుతున్నారు కావున వెంటనే పోలీసులు దీని పై పూర్తి స్థాయిలు చాలా జరిపించి సంబంధిత ముఠాకు చెందిన వారిని పట్టుకోవాలని గోదావరిఖని ప్రజలను ఈ కిడ్నాపర్ల భారీ నుంచి కాపాడాలని, పిల్లలు పెద్దలు జాగ్రత్తగా ఉండాలని సామాజిక కార్యకర్త ఎన్.కిరణ్ జి పిలుపునిచ్చారు.



# ఇద్దరు చిన్నారులను కరిచిన పిచ్చి కుక్క

**– చికిత్స పొందుతున్న పిల్లలు**

**– చర్యలు తీసుకోవాలని డిమాండ్**

గోదావరిఖని, ఫిబ్రవరి 09(తీన్మార్ న్యూస్): స్థానిక మేదర బస్తీలో అధిక సంఖ్యలో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వారం రోజుల కిందట తేదీ 2-2-2024 నాడు ఆద్య అనే 03 సంవత్సరాల చిన్న పాపని పిచ్చి కుక్క తీవ్రంగా కరిచి గాయాలయ్యాయి. 4-2- 2024 రోజున స్కూల్ నుండి ఇంటికి వస్తున్న హరినాథ్ అనే ఏడు సంవత్సరముల బాబుని అదే పిచ్చి కుక్క కరిచి మరో బాబుకి తీవ్ర గాయలయ్యాయి. హరినాథ్ తల్లిదండ్రులు బాబుకి ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. మేదర్ బస్తీలో రెండు రోజుల వ్యవధిలో ఈ రెండు సంఘటనలు స్థానిక ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి పిచ్చి కుక్కల స్వైర వీహారం తో ప్రజలు ఇంటి నుంచి బయటికి రావడానికి జంక్ తున్నారు కావున సంబంధిత మున్సిపల్ శాఖ వారు ఈ విషయంపై వెంటనే స్పందించి ప్రజల ప్రాణాలను ఈ పిచ్చి కుక్కల నుండి కాపాడాలని కోరుకుంటున్నారు.



### జమిలి ఎన్నికలతో లాభమా.. నష్టమా..

# ఖర్చు ఎంతో తెలిస్తే షాకవుతారు

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎలక్షన్ ఫీవర్ నెలకొంది. అయితే కేంద్రం ఎప్పటి నుంచో జమిలి ఎన్నికలకు ప్లాన్ చేస్తుంది. రాష్టాల ఎమ్మెల్యేలకు ఓ సారి, దేశ వ్యాప్తంగా ఎంపీలకు ఓ సారి ఎన్నికలు నిర్వహించడం వల్ల వనరులు భారీగా ఖర్చు అవుతున్నాయని చెబుతుంది. ఈ మేరకు జమి లి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ప్రభుత్వం ఓ కమిటీను కూడా వేసింది. అయితే ఇటీవల కాలంలో జమిలి ఎన్నికల నిర్వహణ ఖర్చుపై ఓ వార్త హల్‌చల్ చేస్తుంది. లోకసభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగితే కొత్త ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లను (ఈవీఎం) కొనుగోలు చేసేందుకు ఎన్నికల సంఘం ప్రతి 15 ఏళ్లకు రూ. 10,000 కోట్లు అవసరమవుతుం దని అంచనా వేసింది. ప్రభుత్వానికి పంపిన వివరాల్లో ఈవీఎంల షెల్ఫ్ లైఫ్ 15 సంవత్సరాలు, అలాగే ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే వాటి జీవిత కాలంలో మూడు చక్రాల ఎన్నికలను నిర్వహించడానికి ఒక సెట్ యంత్రాన్ని ఉపయోగించవచ్చని కమిషన్ పేర్కొంది. కాబట్టి ఎన్నికల నిర్వహణ ఖర్చు గురించి వివరాలను తెలుసుకుందాం. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల కోసం దేశవ్యాప్తంగా మొత్తం 11.8 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఏకకాల ఎన్నికల సమయంలో ప్రతి పోలింగ్ స్టేషన్కు రెండు సెట్ల ఈవీఎంలు అవసరమవుతాయి. ఒకటి లోక్‌సభ స్థానానికి మరియు మరొకటి అసెంబ్లీ నియోజకవర్గానికి అవసరం అవుతాయి. గత అనుభవాల ఆధారంగా ప్రభుత్వానికి పంపిన కమ్యూనికేషన్‌లో లోపభూయిష్ట యూనిట్లను భర్తీ చేయడానికి నిర్దిష్ట శాతం కంట్రోల్ యూనిట్లు (సీయూల), బ్యాలెట్ యూనిట్లు (బీయూ), ఓటర్-వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వీవీ ప్యాట్) మెషీన్లు రిజర్వ్‌గా కూడా అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు. ఒక ఈవీఎం సెట్ అంటే ఒక బీయూ, ఒక సీయూ, వీవీ ప్యాట్ మెషీన్ ఉండాలి. వివిధ అంశాలను దృష్టిలో ఉంచుకుని ఏకకాల ఎన్నికలకు అవసరమైన 46,75,100 బీయూలు, 33,63,300 సీయూలు, 36,62,600 వీవీ ప్యాట్‌లు అవసరం




అవుతాయి. 2023 ప్రారంభంలో ఈవీఎంకు సంబంధించిన తాత్కాలిక ధర బీయూకు రూ.77,900, సీయూకు రూ.79,800, అలాగే వీవీ ప్యాట్ యూనిట్‌కు రూ.16,000 ఖర్చు అవుతాయి. న్యాయ మంత్రిత్వ శాఖ పంపిన ఏకకాల పోల్స్‌పై ప్రశ్నావళికి ఈసీ స్పందించింది. అదనపు పోలింగ్, భద్రతా సిబ్బంది, ఈవీఎంల కోసం మెరుగైన నిల్వ సౌకర్యాలు, వాహనాల అవసరాన్ని కూడా పోల్ ప్యానెల్ పేర్కొంది. కొత్త యంత్రాల ఉత్పత్తి, గిడ్డంగుల సౌకర్యాలను పెంచడం, ఇతర రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకుని మొదటి ఏకకాల ఎన్నికలు 2029లో మాత్రమే నిర్వహించవచ్చని కమిషన్ పేర్కొంది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాజ్యాంగంలోని ఐదు ఆర్టికల్స్‌కు సవరణలు అవసరమని కూడా పేర్కొంది. పార్లమెంటు సభల కాలవ్యవధికి సంబంధించిన ఆర్టికల్ 83, రాష్ట్రపతి లోక్సభ రద్దుకు సంబంధించిన ఆర్టికల్ 85, రాష్ట్ర శాసనసభల కాలవ్యవధికి సంబంధించిన ఆర్టికల్ 172, రద్దుకు సంబంధించిన ఆర్టికల్ 174 సవరణ అవసరం. రాష్ట్ర శాసనసభలు, రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించడానికి సంబంధించిన ఆర్టికల్ 356 సవరణలు అవసరం. ఫిరాయింపుల ఆధారంగా అనర్హతకు సంబంధించిన రాజ్యాంగంలోని పదో షెడ్యూల్లో కూడా అవసరమైన మార్పులు అవసరమని పేర్కొంది.

# మరమ్మతులతోనే చివరికి నీరు

సారంగాపూర్:చివరి తడులు చివరి గ్రామాల వరకు నీరు చేరకపోవడంతో చేతికందే సమయంలో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రధాన కాలువలతోపాటు ఉప కాలువల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. సారంగాపూర్ మండలంలోని 12ఎల్‌కు రెండు ప్రాంతాల్లో, 1ఆర్ మూడు ప్రాంతాల్లో, బీర్‌పూర్ మండలంలోని చర్లపల్లి, ఆర్‌వీ మెయిన్ కాలువలు పలు ప్రాంతాల్లో కూలిపోయాయి. అంతేకాకుండా కాలువలు పూర్తిగా పూడికతో నిండిపోవడమే కాకుండా అనేక ప్రాంతాల్లో సిమెంట్ లైనింగ్‌తోపాటు కాలువలు కూలిపోయినప్పటికీ మరమ్మతు చేపట్టడంలేదు. అలాగే ప్రతి తూము వద్ద గతంలో షట్టర్లు ఉంటుండగా ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. దాదాపు అన్ని తూములకు షట్టర్లు లేకుండా పోయాయి. దీనివల్ల యాసంగిపంట సాగు సమయంలో పైప్రాంతంలో నీరు వృథాగా పోతుం డగాకిందిఆయకట్టు రైతులకు నీరందడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతంయాసంగి పంటలకు సాగునీటి విడుదల ప్రారం భం కాకపోవడంతో కాలువల్లోని పూడిక మట్టి, పిచ్చిమొక్కలను ఉ పాధిహామీ పథకం ద్వారా తొలగిస్తే చివరి వరకు నీరు చేరుకునే అవ కాశముంది.గతంలో ఏటాఉపాధి కూలీల ద్వారా పూడికమట్టిని తొలగిస్తే కొంత రైతులకు ఉపశమనం కలగడమే కాకుండా కూలీలకు ఉపాధి లభించేది. వర్షాకాలంలో పలు ప్రాంతాల్లో కాలువలకు గండ్లు పడడంతో అలాగేఉండిపోయాయి. వర్షాకాలం పంటకు రైతులకు నీరు ఎక్కువగా అవసరం లేకపోవడంతో ఇబ్బంది తలెత్తలేదు. యాసంగి పంట కాలం ప్రారంభమైనందున ముందస్తుగానే పనులు చేపట్టినట్లయి తే చివరి



గ్రామాలకు నీరందే అవకాశముంటుందని రైతులు అభిప్రాయపడుతు న్నారు బీర్‌పూర్ రోళ్లవాగు ప్రాజెక్టు ఆధునికీకరణలో భాగంగా నూతన ంగా ఏర్పాటు చేసిన తూముకు షట్టరు బిగించినప్పుడే పూర్తి స్థాయిలో నీటినిలువ సామర్థ్యం వీలవుతుంది. గతంలో 0.25 టీఎంసీ నింపేందు కు ఉన్నడీ-53ప్రధాన కాలువ నుంచి 12ఎల్ ద్వారా 250 క్యూసెక్కుల నీటిని తీసుకెళ్లి నింపే అవకాశముంది. ప్రస్తుతం నీటి నిలువ సామర్థ్యం పెరగడంతో గతంలో ఉన్న కాలువ ద్వారా నీటిని నింపడం ఇబ్బందిగా మారింది. అంతేకాకుండా ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి వారబందీ పద్ధతిలో నీటిని విడుదల చేస్తుండడంతో రోళ్లవాగు ప్రాజెక్టులోకి నీటిని నింపడం అధికారులకు తలనొప్పిగా మారుతుంది.

# మార్కెట్‌పై దృష్టి.. రైతులకు లబ్ధి..!



ఖమ్మం:ఖమ్మం మార్కెట్‌పై ప్రభుత్వం పట్టు బిగిస్తోంది. నాణ్యత సాకుతో వ్యాపారులు అమాంతం ధర తగ్గిస్తుండటంతో మిరప రైతులు ఆందోళన చెందుతుండటంతో ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతోంది.

నాణ్యత పరిశీలనకు జిల్లా వ్యవసాయశాఖ అధికారి, జిల్లా ఉద్యానాధికారి, జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారితో కమిటీని ఏర్పాటుచేసింది. మార్కెటింగ్‌శాఖ ఉపసంచాలకుడు రాజు సైతం మార్కెట్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల పాలకవర్గం రద్దయిన నేపథ్యంలో మార్కెటింగ్‌శాఖ వరంగల్ జేడీ మల్లేశాన్ని ఇక్కడ ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించింది. వీరికి తోడు తరచూ ఖమ్మం అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ మార్కెట్‌ను సందర్శిస్తున్నారు. కలెక్టర్ గౌతమ్ ఇప్పటికే రెండుసార్లు విపణిని పరిశీలించారు. వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేతశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇదివరకే మార్కెట్‌ను సందర్శించటంతో పాటు రోజూ ఇక్కడి పరిణామాలపై ఆరా తీస్తున్నారు. మార్కెటింగ్‌శాఖ సంచాలకురాలు లక్ష్మీబాయి సైతం ఖమ్మం మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రద్దయిన విషయం విదితమే. పాలకవర్గం, మార్కెట్‌కు ఉన్నత శ్రేణి కార్యదర్శి లేకపోవటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్కారు భావిస్తోంది. ఒకట్రెండు రోజుల్లోనే ఉన్నతశ్రేణి కార్యదర్శిని నియమించనున్నట్లు మార్కెట్ ప్రత్యేక అధికారి ఈ.మల్లేశం తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. జిల్లాలో ఇతర వ్యవసాయ మార్కెట్లలో పనిభారం తక్కువగా ఉన్నవారిని సీజన్ పూర్తయ్యే వరకు ఇక్కడ డిప్యుటేషన్‌పై ప్రభుత్వం నియమించనుంది. సరిపడా సిబ్బందిని కేటాయించాలని కోరుతూ మార్కెటింగ్ సంచాలకురాలికి మార్కెటింగ్‌శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఒకట్రెండు రోజుల్లో అదనపు సిబ్బందిని నియమించే అవకాశముంది. మార్కెట్‌కు నాణ్యమైన సరకు తెచ్చి మంచి ధర పొందాలని రైతులకు అధికారులు సూచిస్తున్నారు. ఈ విషయంపై అవగాహన కల్పించేందుకు నాణ్యత ప్రమాణాలపై కరపత్రాలు ముద్రించి పంచుతున్నారు. మార్కెట్‌లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టటం ఇదే మొదటిసారి కావటం విశేషం.

### ఐటీఐల్లో అధునాతన శిక్షణతో

# యువతకు మెరుగైన అవకాశాలు



మిర్యాలగూడ : సంప్రదాయ వృత్తివిద్యా కోర్సులతో ఆధునిక యుగంలో యువతకు ఉపాధి అవకాశాలు లభించడం లేదు. నైపుణ్యాలు కలిగిన కార్మికులు లేకపోవడంతో ఆయా కంపెనీల వారు ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలలో ఆధునాతన శిక్షణ అందించాలని నిర్ణయించింది. దీనికి ప్రముఖ ప్రైవేటు కంపెనీల సహకారంతో ఉపాధి శిక్షణ కోర్సులను ప్రవేశపెట్టి విద్యార్థులకు పదో తరగతి అర్హతతో శిక్షణ అందించి 20 ఏళ్ల లోపుగానే ఉపాధి అవకాశాలు పొందేలా చూసేందుకు ఇటీవల సన్నాహాలు ప్రారంభించింది. కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని ఐటీఐల్లో అందిస్తున్న ఉపాధి కోర్సులను రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ఇటీవల సందర్శించి అధ్యయనం చేశారు. దీన్ని మనరాష్ట్రంలోనూ అమలు చేసేందుకు నిర్ణయించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో కోర్సులు ప్రారంభించేందుకు 50 కళాశాలలు ఎంపికచేశారు. వీటిలో ఉమ్మడి జిల్లాలో ఆరు ప్రభుత్వ ఐటీఐలను ఎంపిక చేశారు. ఈనెల 11న హైదరాబాద్‌లో టాటా టెక్నాలజీస్ సంస్థ ప్రభుత్వ ఐటీఐ కళాశాలల ప్రిన్సిపల్‌లతో సమావేశం నిర్వహించి ఎంపిక చేసిన వారికి వివరాలు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలు ఎంపిక చేయగా.. అందులో నల్గొండ బాలురు, బాలికల కళాశాలలు, అనుముల, డిండీ, ఆలేరు, పోచంపల్లి కళాశాలలు ఉన్నాయి. ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో ప్రస్తుతం ఎలక్ట్రీషియన్, సివిల్, ఎలక్ట్రానిక్స్, ఫిట్టర్, టర్నర్, మెషినిస్టు, డిజిల్ మెకానిక్, వైర్‌మెన్, వెల్డర్, కంప్యూటర్ ఆపరేటర్ కోర్సులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. టాటా టెక్నాలజీస్ సంస్థ నూతనంగా ఆరు కోర్సులు ప్రారంభించేందుకు నిర్ణయించింది. అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మెషినింగ్ టెక్నీషియన్, అడ్వాన్స్‌డ్ టూల్ ఆర్టిజన్, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైయర్(మెకానికల్), ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెయికిల్, మ్యాను ఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్, ఆటోమేషన్ కోర్సులలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చేలా నిర్ణయించారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి జిల్లాలో ఉన్న ఆరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలను ఎంపిక చేసినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. వీటిలో పదివేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వర్క్‌షాపు భవనం నిర్మాణానికి స్థలం గుర్తిస్తున్నాం. ఉన్నతాధికారుల నుంచి నిర్ణయం రాగానే వర్క్‌షాపు భవనాలు నిర్మిస్తాం. నేటి పరిస్థితులకు అనుగుణంగా ఉండే కోర్సుల్లో శిక్షణ ఇస్తే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

# లక్ష్యం ఘనం.. అనుమతులే గగనం



కొత్తగూడెం :కొత్తగూడెం ఏరియాలో వెంకటేశ్ ఖని (వీకే) ఉపరితల గని ప్రారంభం రెండేళ్లుగా జాప్యం అవుతోంది. అనుమతుల విషయంలో ఎప్పటికప్పుడు కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. 2021-22 ఉత్పత్తి సంవత్సరంలో ప్రారంభమవుతుందని యాజమాన్యం భావించింది. వార్షిక లక్ష్యాన్నీ కేటాయించింది. కానీ నేటికీ ఫేజ్-1 అనుమతులు లభించలేదు. ఇందుకు కావాల్సిన ప్రత్యామ్నాయ భూమిని చూపించి ఏడాది గడుస్తోంది. కొత్త ప్రభుత్వమైనా అటవీ శాఖ అనుమతుల విషయమై కేంద్ర ప్రభుత్వం, కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడాలని ఏరియా కార్మికులు కోరుతున్నారు. ఈ గని ఏర్పాటులో భాగంగా వీకే-7 భూగర్భగనిని మూసి వేయగా.. కార్మికులను ఇతర ప్రాంతాలకు సర్దుబాటు చేశారు. కొత్త ఓసీ ప్రారంభమైతే తిరిగి సొంత ప్రాంతంలో విధులు నిర్వర్తించవచ్చని వారంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. కరోనా విజృంభణ, ప్రజాభిప్రాయ సేకరణ, నివాస ప్రాంతాల ఖాళీ, నిర్వాసితులకు ప్రత్యామ్నాయ స్థల కేటాయింపు తదితర కారణాలతో ఆది నుంచీ గని ఏర్పాటు ప్రక్రియ జాప్యమవుతోంది. ప్రత్యామ్నాయంగా అటవీశాఖకు భూమిని అప్పగించాల్సిన పరిస్థితుల్లో గతేడాది మరికొంత సమయం పట్టింది. ములకలపల్లి మండలంలో సింగరేణి ఆధీనంలో ఉన్న భూమిని కేటాయించినా... అందులో 78 హెక్టార్లు అన్యాక్రాంతం కావడం కొత్త సమస్యను తెచ్చిపెట్టింది. అదిపోగా మిగిలిన 124 హెక్టార్లను అటవీ శాఖకు అప్పగించిన సంస్థ.. క్రమంగా ఆక్రమిత స్థలాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు చేపట్టింది. అవి సఫలం కాకపోవడంతో పొరుగు జిల్లాలోని ములుగు దగ్గర ఉన్న భూమిని అప్పగించింది. ఇది జరిగి సంవత్సరం గడుస్తున్నా ఫేజ్-1 అనుమతులకు నేటికీ కేంద్ర మంత్రిత్వ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. సాలీనా 5.3 మిలియన్ టన్నుల బొగ్గు ఉ త్పత్తి సామర్థ్యం గల కొత్త ఓసీ కొత్తగూడెంలోనే పెద్దదిగా నిలవనుంది. వీకే-7 భూగర్భగని, జీకే ఓసీ, పీవీకే-5 గనులను కలుపుతూ ఈ కొత్త గనిని యాజమాన్యం ప్రతిపాదించిన విషయం తెలిసిందే. దశలవారీగా గనుల విలీన ప్రక్రియ జరుగుతుంది. కొత్త గని విస్తరణలోనే భూగర్భ గని పైపొరల్లోని నిల్వలను వెలికితీయనున్నారు. ఇందుకు కనీసం తొమ్మిదేళ్లు పట్టే అవకాశముంది. ఈ లోగా పీవీకే-5 గనిలో నిల్వలు (7-8 ఏళ్లలో) నిండుకుంటాయి. అనంతరం ఆ భూగర్భగని పైకి వీకే ఓసీ విస్తరిస్తుంది. ఇలా దశాబ్ద వ్యవధిలో మూడు గనుల విలీనం ద్వారా జిల్లాలో అతిపెద్ద ఓసీగా అవతరిస్తుంది.

# మాతృభాషపై మమకారం మరవొద్దు

కొత్తగూడెం :పాశ్చాత్య సంస్కృతి జడిలో మాతృభాషపై మమకారం తగ్గుతున్న తరుణంలో, కథలు, కవిత్వ రచనపై ప్రముఖ కవులు, రచయితలు సూచనలు చేసే సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వరాచారి పిలుపునిచ్చారు. బాలలకు తెలుగు భాష, రచనపై ఆసక్తి పెంపొందించే ఉద్దేశంతో 'బాలోత్సవ్ చిల్డ్రన్స్ కల్చరల్ సొసైటీ' ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహిస్తున్న 'కథా, కవితా కార్యశాల' ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఓ జ్యోతి వెలిగించి కార్యశాలను ప్రారంభించారు. చదువుతో పాటు మాతృభాషపై పట్టు సాధించడం ముఖ్యమని వెంకటేశ్వరాచారి అన్నారు. 'జన సాహితి' అధ్యక్షుడు దివి కుమార్ మాట్లాడుతూ నేటి యువత సెల్‌ఫోన్ అనే మురికి మహాసముద్రంలో పడి కొట్టుకుంటున్నట్లు తెలిపారు. దాన్ని వదిలించుకుని ఆణిముత్యాలుగా మారాలన్నారు. ఆంగ్లంపై వ్యామోహంతో మాతృభాషపై మమకారాన్ని తగ్గించుకుంటున్నారని అన్నారు. ఎంతో పట్టు సాధించే అవకాశం గల తెలుగులో కథలు, కవితలు రాసేందుకు ఆసక్తి చూపాలని సూచించారు. అమ్మభాషలోని కమ్మదనం, యాసలోని గొప్పతనానికి దూరం కావొద్దన్నారు. నిర్వాహక సొసైటీ అధ్యక్షుడు, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డా.వాసిరెడ్డి రమేష్‌బాబు మాట్లాడుతూ.. డబ్బు కన్నా కొన్ని వ్యాపకాలు వేల రెట్లు సంతృప్తినిస్తాయని అన్నారు. కథలు, కవిత్వాలు చదవడం, రాయడంలో ఉన్న సంతృప్తి దేంట్లోనూ ఉండదన్నారు. విద్యార్థులు




పుస్తక పఠనంపై దృష్టిసారించాల్సిన తరుణమిదే అన్నారు. క్లబ్ వేదికగా జరిగిన బాలోత్సవ్‌కు ఎంతో ఆదరణ లభించిందన్నారు. కార్యశాలకు హాజరైన బాలలు భవిష్యత్తులో రచయితలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రముఖ కవులు, రచయితలు కొట్టం రామకృష్ణారెడ్డి, భగవంతం, స్వర్ణకిలారి,మన్నే ఏలియా, అనిల్ డ్యానీ, రవికుమార్ కోసూరి, కటుకోజ్వల రమేష్,మండవ సుబ్బారావు, శిరంశెట్టి కాంతారావు, మల్సూరు, సాయి, సైదులు, వెంకట్రావ్, సూర్యనారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు. కార్యశాలకు ఉమ్మడి ఖమ్మంతో పాటు ఇతర జిల్లాలకు చెందిన 8, 9, 10వ తరగతులు విద్యార్థులు సుమారు 400 మంది హాజరయ్యారు. రచయితలు కొట్టం రామకృష్ణారెడ్డి, భగవంతం, స్వర్ణ కిలారి, మన్నే ఏలియాలు కథారచనపై, అనీల్ డ్యానీ, రవి కుమార్ కోసూరి, కటుకోజ్వల రమేష్‌లు కవితా రచనపై మెలకువలు నేర్పించారు. శనివారం కూడా కార్యశాల కొనసాగనుంది.

## జాతీయ రహదారి భూ సర్వే అడ్డగింత

మెట్‌పల్లి :63వ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బైపాస్ రహదారి కోసం చేపట్టిన భూసర్వేను రైతులు అడ్డుకున్నారు. నిజామాబాద్ జిల్లా పెర్కిట్ నుంచి మంచిర్యాల వరకు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మెట్‌పల్లి మండలంలో మేడిపల్లి వద్ద మొదలై సుమారు 14.265 కి.మీ దూరం బైపాస్ నిర్మిస్తుండగా, 57.7689 హెక్టార్ల భూమి అవసరమని గుర్తించి ఇటీవల హద్దులు ఏర్పాటు చేసి సర్వే ప్రారంభించారు. మేడిపల్లి వద్ద సర్వే చేయడానికి సర్వేయర్లు వెళ్లగా, భూములు కోల్పోతున్న వెల్లుల్ల, మేడిపల్లి, బండలింగాపూర్ రైతులు వెళ్లి అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న మెట్‌పల్లి ఆర్డీవో మధు, తహసీల్దార్ శేఖర్ వెళ్లి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారం తమ విలువైన భూములకు ఏమాత్రం సరిపోదని, భూములు తీసుకుంటే ఆత్మహత్యే శరణ్యమని సర్వే నిలిపివేయాలని విన్నవించారు. అన్ని పరిశీలించిన తర్వాతే సంబంధిత అధికారులు వచ్చి పరిహారం నిర్ణయిస్తారని, రైతులకు న్యాయం జరుగుతుందని ఆర్డీవో సముదాయించారు. సర్వే చేయనివ్వాలని చెప్పగా, రైతులు ససేమిరా అనడంతో అధికారులు, సర్వేయర్లు వెనుదిరిగారు.

# రామగుండం రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు జరిగేనా..!

రామగుండం: రామగుండం రైల్వేస్టేషన్ ఎదుట ప్రధాన రహదారికి ఇరువైపులా ర.భ.శాఖ, రైల్వే స్థలాలను అక్రమించుకొని కొందరు చేపట్టిన కట్టడాలు అభివృద్ధికి అడ్డంకిగా మారాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అతిపెద్ద రైల్వేస్టేషన్ అయిన రామగుండం మీదుగా ప్రతిరోజూ నిత్యం వేలమంది రైలు ప్రయాణికులు రాకపోకలు చేస్తుంటారు. రైల్వేస్టేషన్ ప్రాంగణంలో అధికారులు ప్రయాణికుల కోసం అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు. తాజాగా అమృత్ స్టేషన్ పథకంలో భాగంగా వాహనాల పార్కింగ్‌కు ప్రాధాన్యం ఇస్తూ పనులు చేపడుతున్నారు. కాగా రైల్వేస్టేషన్ బయట మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. స్టేషన్ స్వాగత తోరణాన్ని అనుకొని రెండు వైపులా ఒక గజం స్థలాన్ని కూడా వదలకుండా అక్రమించుకొని రేకుల షెడ్లు, గదుల నిర్మాణాన్ని కొందరు చేపట్టారు. పలువురు దుకాణాలు ఏర్పాటు చేసుకోగా మరికొందరు అద్దెకు ఇచ్చుకున్నారు. మొదట్లో నాలుగైదు చోట్ల మాత్రమే అక్రమ కట్టడాలు ఉ ండగా నేడు భారీగా చేపట్టారు. రోడ్డుపై ఒక ట్రాక్టర్ వెళ్లేందుకు మాత్రమే స్థలం వదిలి ఇరువైపులా కట్టడాలను నిర్మించారు. పాత ఎమ్పీడీవో కార్యాలయం నుంచి రైల్వేస్టేషన్ స్వాగత తోరణం వరకు రోడ్డు విస్తరణ చేపట్టి మధ్యలో డివైడర్లు, విద్యుత్తు దీపాలు అమర్చారు. అయితే తోరణం ఇంకొక వైపున స్టేషన్ నుంచి కుందనపల్లి స్వాగత తోరణం వరకు రోడ్డును విస్తరించలేదు. రోడ్డుకు ఇరువైపులా అక్రమ కట్టడాలు ఉండటంతో తొలగించాల్సి వస్తోందని పేర్కొంటూ ఆయా పనులను అధికారులు మధ్యలో నిలిపివేశారు. గతంలో రైల్వేస్టేషన్ ఎదుట ఆటోలు నిలిపేందుకు పార్కింగ్ స్టాండ్ ఉండేది. ఈ స్టాండ్‌లో ఆటోలు నిలిపి వరుస క్రమంలో రైలు ప్రయాణికులను ఎక్కించుకునేవారు. అయితే ఆటోల పార్కింగ్ స్థలాలు సైతం కబ్జాకు గురవడంతో ఆటోలు నిలిపేందుకు స్థలం లేకుండా పోయింది. రోడ్డుపైనే ఆటోలను పార్కింగ్ చేసుకుంటున్నారు. కుందనపల్లి స్వాగత తోరణం నుంచి భరత్‌నగర్ వరకు రైల్వేస్టేషన్ ఎదురుగా నగరపాలక సంస్థ రూ.32 లక్షలతో ఇటీవల మురుగు కాలువ నిర్మాణాన్ని చేపట్టింది. కాగా స్టేషన్ ఎదుట కాలువ నిర్మాణాన్ని కొందరు అడ్డుకున్నారు. దుకాణాలు, కట్టడాలు తొలగించకుండా రోడ్డు మీదుగా కాలువ నిర్మాణాన్ని చేపట్టాలని గొడవ చేయడంతో పనులు నిలిచిపోయాయి. పక్కా కాలువ లేక ఇక్కడి గృహాల్లోని మురుగు నీరంతా రోడ్డుపై పారుతోంది. కాలువ పనులు పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో తెల్లవారుజామున భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైలు మొదలుకొని అర్ధరాత్రి దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చేంత వరకు ఆర్టీసీ వారు గోదావరిఖని నుంచి రైల్వేస్టేషన్‌కు లోకల్ బస్సులు నడిపేవారు. ఇక్కడి నుంచి రామగుండం, ఎన్టీపీసీ, గోదావరిఖని, తిలక్‌నగర్,



యైటింక్లయిన్‌కాలనీలకు బస్సులు నడిచేవి. నేడు బస్సుల రాకపోకలు రైల్వేస్టేషన్‌కు చాలా వరకు తగ్గాయి. ఒకటి, రెండు సర్వీసులను మాత్రమే నడిపిస్తున్నారు. దీంతో అధిక ఛార్జీలు పెట్టుకొని ఆటోల్లో వెళ్లాల్సి వస్తోందని ప్రయాణికులు అంటున్నారు. ఆర్టీసీ అధికారులు మాత్రం స్టేషన్ ఎదుట స్థలం లేకపోవడంతో బస్సులు నడపలేకపోతున్నామని చెబుతున్నారు. రోడ్డుపై బస్సులు నిలిపేందుకు, వెనక్కి మళ్లించేందుకు స్థలం లేదని... బస్సులు ఎలా నడపాలని అంటున్నారు.

# మరోసారి వివాదంలోకి ఎన్‌హెచ్- 63

మంచిర్యాల : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నుంచి మంచిర్యాల జిల్లా కుర్మపల్లి వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి ఎన్‌హెచ్-63 అలైన్‌మెంట్ మరోసారి మలుపు తిరిగింది. ఎన్‌హెచ్ఏఐ తాజాగా మూడో అలైన్‌మెంట్ తయారు చేయడం స్థానికంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. మొదట దండేపల్లి మండలం గూడెం నుంచి ముల్కల్ల వరకు పొలాల మీదుగా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం సర్వే చేశారు. దీంతో విలువైన వ్యవసాయ భూములు పోతున్నాయంటూ రైతులు ఆందోళన చేయడం, దాని బడ్జెట్ సైతం అధికమవుతుందనే ఉద్దేశంతో దాన్ని విరమించుకున్నారు. ఇక రెండోసారి ప్రస్తుతం ఉన్న హైవేను నాలుగులేన్‌లుగా విస్తరించడానికి సర్వే చేశారు. అలాగైతే ముల్కల నుంచి లక్షెట్టిపేట అవతలి వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లన్నీ పోతాయని ఊర్లకు ఊర్లు నిరసనలు, ధర్నాలకు దిగాయి. ఈ ప్రతిపాదన మార్చి, ముందున్న అలైన్‌మెంట్ ప్రకారమే చేయాలనే డిమాండ్ వచ్చింది. దీంతో తాజాగా అధికారులు మూడో అలైన్‌మెంట్ తయారు చేసి ఢిల్లీకి పంపించారు. ఇందుకు సంబంధించి సర్వే సైతం పూర్తి చేశారు. వారం, పది రోజుల్లో ఎన్‌హెచ్ఏఐ నోటిఫికేషన్ రాగానే టెండర్లు పిలిచి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ముల్కల నుంచి గూడెం వరకు పొలాలు, ఇండ్లు పోకుండా గోదావరి తీరం వెంట రోడ్డు వేసేలా మూడో అలైన్‌మెంట్ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నదీ తీరం నుంచి 500 మీటర్ల దూరంలో బైపాస్ వెళ్లేలా ఇది ఉంటుందని చెబుతున్నారు.



ఇలా చేసినా కొన్ని వ్యవసాయ భూములు పోయే ప్రమాదం ఉంది. కానీ పెద్దగా ఇబ్బందులు లేకపోవచ్చని భావిస్తున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా ముల్కల్ల నుంచి కుర్మపల్లి మధ్యలో పాత అలైన్‌మెంట్‌ను మార్చడంపై స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. సర్వే చేస్తున్న సమయంలోనూ అధికారులను అడ్డుకొని ఆందోళనకు దిగినా పట్టించుకోలేదని మండిపడుతున్నారు. ముందు నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్న అలైన్‌మెంట్‌ను ఇప్పుడు మార్చడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. పాత అలైన్‌మెంట్ ప్రకారమైతే కొందరు బడా వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములు కోల్పోతున్నారని వారికి మేలు చేసేందుకు ఇలా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. బడాబాబులకు మేలు చేసేందుకు సామాన్యుల భూముల నుంచి హైవేను తీసుకుపోతున్నారంటూ మండిపడుతున్నారు.

# బకాయిల చెల్లింపునకు మోక్షం

గోదావరిఖని: నాలుగు నెలలుగా బకాయిల కోసం ఎదురు చూస్తున్న విశ్రాంత కార్మికులకు డబ్బులు పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. సింగరేణిలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు లాభాల వాటాతో పాటు వేతన బకాయిలు, పీఎల్ఆర్ బోనస్ పంపిణీ చేయాల్సి ఉంది. ఆగస్టు వరకు పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు వేతన బకాయిలతో పాటు లాభాల వాటా, పీఎల్ఆర్ బోనస్ రావాల్సి ఉంది. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో వరుసగా మూడు ఆర్థిక ప్రయోజనాలను కార్మికులకు పంపిణీ చేశారు. విశ్రాంత కార్మికుల విషయంలో ఎప్పుడు పంపిణీ చేస్తారన్నది ప్రకటించలేదు. దీంతో నాలుగు నెలలుగా వాటి కోసం ఎదురు చూస్తున్న విశ్రాంత కార్మికులకు యాజమాన్యం శుక్రవారం ఒక ప్రయోజనానికి సంబంధించిన డబ్బులు పంపిణీ చేసేందుకు నిర్ణయించింది. ఆ తర్వాత రెండు రోజులకు మరో ప్రయోజనం, తిరిగి వేతన బకాయిలను వచ్చే నెల పంపిణీ చేయనుంది. సింగరేణిలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన సుమారు వెయ్యి మంది ఉద్యోగులకు ఈ ప్రయోజనాలు పంపిణీ చేయాల్సి ఉంది. ప్రతి సంవత్సరం కార్మికులకు పంపిణీ చేసే పీఎల్ఆర్ బోనస్ ఈనెల 21న పంపిణీ చేయనున్నారు. ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు దీపావళి ముందు చెల్లించే పీఎల్ఆర్ బోనస్ రూ. 85,000 విశ్రాంత కార్మికులకు చెల్లించేందుకు నిర్ణయించారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో వారి పనితీరు.. హాజరు శాతం ఆధారంగా పీఎల్ఆర్ బోనస్ చెల్లింపు చేపట్టనున్నారు. దీపావళి పండుగ ముందు నవంబరులో సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు దీనిని అందజేయగా ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందిన సుమారు వెయ్యి మంది వరకు ఈ ప్రయోజనం



పొందనున్నారు. గని కార్మికుల వేతన స్థిరీకరణకు సంబంధించిన బకాయిలను వచ్చేనెల 6న అందజేయనున్నారు. బొగ్గుగని కార్మికులకు 2021 జులై 1 నుంచి 11వ వేతన సవరణ కాలం మొదలవుతుంది. రెండు సంవత్సరాలు ఆలస్యంగా వేతన ఒప్పందం కుదిరింది. వేతన బకాయిలు చెల్లించే నాటికి సంస్థలో పనిచేసే ఉద్యోగులకు సెప్టెంబరులో పంపిణీ చేసింది. వేతన సవరణ కాలంలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సైతం బకాయిలు రావాల్సి ఉంది. సీనియారిటీతో పాటు వారి హోదా ఆధారంగా వేతనాలు పెరిగాయి. దాని ప్రకారంగా బకాయిలను పంపిణీ చేశారు. అదే విధంగా విశ్రాంత కార్మికులకు సైతం వారు పనిచేసిన సమయంలో ఉన్న హోదాను పరిగణలోకి తీసుకొని చెల్లింపులు చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

# ఏఆర్‌టీ కేంద్రం లెక్కల్లో గందరగోళం




కరీంనగర్ :జిల్లా ప్రధాన ఆసుపత్రి ప్రభుత్వ వైద్య కళాశాలగా మారడంతో నవంబరు 1 వరకు ఫర్నీచర్‌తోపాటు అన్నీ రకాల లెక్కలను వైద్య విధాన పరిషత్ అధికారులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అప్పగించాలి. అందులో భాగంగా ఏఆర్‌టీ (యాంటీ రీట్రోవైరల్ థెరపీ) కేంద్రానికి సంబంధించిన లెక్కలను వైద్య విధాన పరిషత్ అధికారులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అప్పగించారు. నిబంధనల ప్రకారం లెక్కలు అప్పగించాక తర్వాత ఎట్టి పరిస్థితుల్లో అందులోంచి రూపాయి ఖర్చు చేయకూడదని ఆసుపత్రి అధికారుల వాదన. కానీ రూ. 3,69,500 వరకు మొత్తాన్ని చెల్లింపులు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి దృష్టికి వచ్చింది. ఆయన ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వైద్య విధాన పరిషత్ అధికారులకు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యాధికారులకు మధ్య సమన్వయ లోపం ఉంది. కరీంనగర్ వైద్య కళాశాల ప్రిన్సిపల్‌కు ఛాంబర్ కేటాయించలేదని, వైద్య సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు చేయలేదని వైద్య కళాశాల బృందం ఆరోపణ. ఇప్పటికీ ఈ రెండు విభాగాల మధ్య సమన్వయ లోపం ఏర్పడడంతో ఆసుపత్రిలోని అన్నీ రకాల పనులకు ఇబ్బందిగా మారుతోంది. పలువురు సిబ్బంది బదిలీ అయినప్పటికీ ఇక్కడే కొనసాగడం...లెక్కల విషయంలో గందరగోళం.. ప్రతీది జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్తుంది. ఇప్పటికైనా రెండు విభాగాల మధ్య ఒక ఉన్నతాధికారిని నియమించి అన్నీ రకాల లెక్కలు సరి చేయాల్సి ఉంది. ఏఆర్‌టీ కేంద్రానికి సంబంధించిన లెక్కలను జనవరిలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అందజేశాం. నవంబరులో పాత బిల్లులకు సంబంధించిన చెల్లింపులు చేశాం. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి లెక్కలు సమర్పించిన తర్వాత ఎలాంటి చెల్లింపులు చేయలేదు. కేంద్రానికి సంబంధించిన లెక్కలను మాకు నవంబరు 1న అప్పగించారు. 2వ తేదీ నవంబరు తర్వాత నాలుగు రకాలుగా చెల్లింపులు చేశారు. నిబంధనల ప్రకారం ఒక్కసారి లెక్కలు అప్పగించిన అనంతరం ఎలాంటి బిల్లులు చెల్లించకూడదు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం.

# అపరెల్ పార్కులో మహిళలకు ఉపాధి అవకాశాలు



సిరిసిల్ల: వ్యవసాయం తర్వాత బీడీలు చుట్టడంపైనే మహిళల జీవనాధారం. వస్త్ర పరిశ్రమలోనూ తరచూ ఆటుపోట్లు ఎదురవడంతో దానిపై ఆధారపడిన కుటుంబాలకు ఉపాధి కరవవుతోంది. వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా సిరిసిల్ల పట్టణం పెద్దూరులో 64 ఎకరాల్లో అపరెల్ పార్కును ఏర్పాటు చేశారు. ఇక్కడ పరిశ్రమల స్థాపన పెరిగిన కొద్దీ ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయి. ప్రస్తుతం ఈ పార్కులో రెండో యూనిట్ పనులు చివరి దశకు చేరాయి. ఏడు ఎకరాల విస్తీర్ణంలో రూ. 44 కోట్ల వ్యయంతో టీఎస్ఐఐసీ ప్లగ్ అండ్ ప్లే తరహాలో వసతులు సమకూర్చింది. ఇందులో బెంగళూరుకు చెందిన జౌళి పారిశ్రామిక సంస్థ టెక్స్‌ఫోర్ట్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ (టీఐపీఎల్) తమ ఉత్పత్తులను ప్రారంభించనుంది. 2022 ఫిబ్రవరిలోనే అప్పటి ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది. కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆయా శాఖలతో సమీక్షించి పరిశ్రమ ఏర్పాటుపై సమీక్షించాల్సిన ఆవశ్యకత ఉంది. అపరెల్ పార్కులో పూర్తిగా దుస్తుల తయారీ పరిశ్రమల స్థాపనకే అవకాశాలున్నాయి. వీటిలో పని చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు వేర్వేరుగా ఉపకార వేతనాలతో ఉచిత శిక్షణ అందిస్తున్నాయి. అయిదేళ్లలో 3,150 మంది మహిళలు శిక్షణను పూర్తి చేసుకున్నారు. వీరిలో ఇప్పటికే ప్రారంభమైన గ్రీన్‌నిడిల్ అనే కంపెనీలో 800 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. రెండో కంపెనీలో 2 వేల మందికి అవకాశాలు ఉండనున్నాయి. ఈ కంపెనీ ప్రారంభానికి ప్రాథమికంగా శిక్షణ పొందిన వారికి తమ సంస్థలో ఉత్పత్తి చేయబోయే అపరెల్ ఉత్పత్తులకు అనుగుణంగా మరోసారి శిక్షణనిస్తారు. నైపుణ్యాల కొరత ఉండటంతో సమీప జిల్లాలో ఆసక్తి ఉన్న మహిళలకు సైతం ఇక్కడ శిక్షణ ఇస్తున్నారు. జిల్లా వస్త్ర పరిశ్రమలో ఉత్పత్తి అవుతున్న వస్త్రం పూర్తిగా ముతకరకం. ఇక్కడ ఎగుమతి రకాల వస్త్రోత్పత్తులు ఉత్పత్తి కావు. అపరెల్ పరిశ్రమలోని ఉత్పత్తులకు అనుగుణంగా పరిశ్రమలో మార్పులు రావాల్సిన అవసరం ఉంది. స్థానిక అవసరాలతోపాటు వస్త్రోత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడతాయి. తొలి పరిశ్రమ గ్రీన్‌నిడిల్ సంస్థ పూర్తిగా లోదుస్తులు, నిట్‌వేర్ క్రీడలకు వినియోగించే దుస్తులను తయారు చేస్తున్నారు. దీనికి అవసరమైన ముడి సరకును చైనా, బెంగళూరుల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. రెండో యూనిట్ ఎక్కువగా కాటన్ నూలుతో తయారు చేసే దుస్తుల ఉత్పత్తికి అవకాశాలున్నాయి. విదేశీయులను ఆకట్టుకునేలా డైయింగ్, ప్రింటింగ్ కూడా ఉంటాయి. జిల్లాలోని టెక్స్‌టైల్ పార్కు, సిరిసిల్ల పట్టణంలోని మరమగ్గాలు అపరెల్ ఉత్పత్తులకు తగిన నూలుతో వస్త్రాన్ని ఇక్కడే తయారు చేస్తే ఇక్కడ పరిశ్రమలు స్థాపించిన వారికి రవాణా భారం తగ్గడంతోపాటు పరిశ్రమలో ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయి.

# రహదారి ఆక్రమిస్తే జరిమానా

కరీంనగర్ :కరీంనగర్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రహదారుల ఆక్రమణలపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. రద్దీ ప్రాంతాల్లో రోడ్లు కుచించుకుపోవడం, నడకదారులపై చిరు వ్యాపారులు అడ్డాలు పెట్టడంతో రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో ఇటీవల నిర్వహించిన సమీక్షలో పోలీసు కమిషనర్ చర్యలకు ఆదేశాలు ఇవ్వడంతో రంగంలోకి దిగారు. ప్రధాన కూరగాయల మార్కెట్‌లో ట్రాఫిక్ పోలీసులు, నగర పాలక డీఆర్ఎఫ్ బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. రహదారికి ఆనుకొని ఏర్పాటు చేసుకున్న సామగ్రిని తొలగించారు. దుకాణాల ముందు వస్తువులు పెట్టి ఫుట్‌పాత్ లేకుండా కబ్జా చేయడంపై ఆగ్రహించారు. రోడ్డు మధ్యలో ఉన్న తోపుడుబండ్లు, కూరగాయల వ్యాపారులను అక్కడి నుంచి పక్కకు జరిపించారు. ప్రధాన కూరగాయల మార్కెట్‌లో రహదారి ఆక్రమించడంపై పలుమార్లు హెచ్చరించినా పట్టించుకోకపోవడంతో చర్యలకు సిద్ధమయ్యారు. హైదరాబాద్, వరంగల్ తరహాలో మొదట జరిమానా విధించడం ప్రారంభించారు. ఒక్క రోజే 21 మంది దుకాణాల యజమానులు, వ్యాపారులపై ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున మొత్తం రూ. 10,500 జరిమానా విధించారు. ఇలాగే ఆక్రమిస్తే



చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజు ఆక్రమణల తొలగింపు ఉంటుందని పట్టణ ప్రణాళిక, ట్రాఫిక్ పోలీసు అధికారులు తెలిపారు. నగరంలోని ప్రధాన కూడళ్ల దగ్గర బస్సులు, ఆటోలు నిలుపుతుండటంతో వెనుక వచ్చే వాహనాలు నిలిచి ట్రాఫిక్ సమస్యలు వస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అన్ని కూడళ్ల దగ్గర కొత్తగా నిర్మించిన బస్ స్టాప్‌లు ఉన్న చోటనే బస్సులు ఆగేలా చూడాలని ఆర్టీసీ సిబ్బందికి ట్రాఫిక్, నగర పాలక అధికారులు సూచించారు. కూడలి దగ్గర ఎట్టి పరిస్థితిలో బస్సులు ఆగేందుకు వీల్లేదని పేర్కొన్నారు.

# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

ఆసిఫాబాద్ : పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జా బితా రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడువులోగా తుది జాబితా రూపొందించే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కలెక్టర్ బోరడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారంతా ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో కొత్త ఓటర్ల నమోదు కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నోటీసులు జారీ చేసి చనిపో యిన, వలస వెళ్లిన వారి వివరాలను తొలగిస్తామ న్నారు.



రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా విధులు కేటాయించేందుకు సిబ్బంది వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణు, ఆర్డీవోలు కదం సురేష్, కాసబోయిన సురేశ్ పాల్గొన్నారు.

# చెక్‌డ్యామ్ పనుల్లో నిర్లక్ష్యం



మెట్‌పల్లి: ఎగువ నుంచి వచ్చే వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు గత ప్రభు త్వం వాగులపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టింది. వీటి నిర్మాణానికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేశారు. భూగర్భజలాల పెంపుకోసం నిర్మించిన చెక్‌డ్యామ్(అడ్డుకట్ట)లో కొన్ని చోట్ల నీరు నిలవక నిధులు వృథా అవుతున్నాయి. మొదటి వర్షానికే పనుల్లో డొల్లతనం బయటపడింది. అధికారుల ఉదాసీనత, గుత్తేదారుల నిర్లక్ష్యంతో పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. జల వనరుల శాఖ మెట్‌పల్లి డివిజన్ పరిధిలో మూడు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి రూ. 18.36 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మెట్‌పల్లి మండలంలో పెద్దవాగుపై ఆత్మకూర్, కొండ్రికర్ల, చౌలమద్ది, పెద్దాపూర్, ఆరపేట, మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామాల వద్ద చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. భూగర్భజలాలు పెంపొందించడంతో పాటు సుమారు 358 ఎకరాల ఆయకట్టుకు లాభం చేకూర్చాలనే లక్ష్యంతో 2021లో పనులను ప్రారంభించారు. అప్పట్నుంచి పనులు కొనసాగుతూనే ఉన్నాయి. కొండ్రికర్ల, పెద్దాపూర్, ఆరపేట, చిట్టాపూర్ చెక్‌డ్యామ్‌లకు సంబంధించి చిన్న చిన్న పనులు పూర్తి చేయాల్సి ఉండగా, ఆత్మకూర్, చౌలమద్ది చెక్‌డ్యామ్‌లు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో ఆశించిన ప్రయోజనం నెరవేరడం లేదు. ఆత్మకూర్ చెక్‌డ్యామ్ నిర్మాణ సమయంలో వర్షాలు కురిసి వాగులో నీటి ప్రవాహం రావడంతో బాడీ వాల్ ఒకవైపు కొట్టుకుపోయింది. మొదట తక్కువ ఎత్తులో బాడీవాల్ నిర్మాణం చేయడం, నీటి ప్రవాహం రావడంతో ఒకవైపు కొట్టుకుపోయింది. మొదటి వర్షానికే చెక్‌డ్యాం దెబ్బతినడంతో నాణ్యతపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రవాహానికి కొట్టుకుపోయిన బాడీవాల్ నిర్మించడంలో జాప్యంతో నీరంతా వెళ్లిపోయింది. ఆత్మకూర్‌లో చెక్‌డ్యామ్ నిర్మించినప్పటికీ నీరు నిల్వ లేక ఇసుకను కొంత తవ్వి మోటార్లు అమర్చుకొని పంటలకు నీరు పారిస్తున్నాము. నీరు నిల్వ ఉంటే వేసవిలో భూగర్భజలాలు పెరిగి సాగునీరందుతుందని అనుకున్నాము. ప్రస్తుతం నీరు లేక మరో పంట వేసే పరిస్థితి లేదు. అధికారులు చెక్‌డ్యామ్‌లో నీరు నిల్వ ఉండేలా చూడాలి.

# సమన్వయంతో అభివృద్ధి: మంత్రి కోమటిరెడ్డి



యాదాద్రి, : జిల్లాలో అభివృద్ధి పనులు ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ప్రభు త్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హ నుమంతు కె. జెండగెతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజాప్రతినిధులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడ మే ప్రభుత్వ ధ్యేయమన్నారు. దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా భువనగిరిలో మోడల్ క్రికెట్ స్టేడియాన్ని నిర్మిస్తామని, అందుకు రెండు నెలల్లోగా టెండర్లు పిలుస్తామన్నారు. రాయిగిరి వద్ద 10ఎకరాల స్థలంలో ఈ మల్టీపర్పస్ స్టేడియాన్ని రూ. 33.50కోట్లతో నిర్మిస్తామని, అందుకు నాలుగు రోజుల్లోగా డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీలను భువనగిరిలో నిర్వహించేలా స్టేడియాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. భువనగిరి ఖిల్లాను టూరిజం స్పాట్‌గా చేయాలని నిర్ణయం తీసుకున్నామని, కేంద్రం రూ. 100కోట్లు మం జూరు చేసిందన్నారు. కేంద్రం నిధులు సరిపోని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వ ని ధులు మంజూరు చేస్తామన్నారు. ఎయిమ్స్‌లో వసతులు పెంచడంలో భా గంగా రెండు టవర్ల పనులు వేగంగా జరుగుతున్నాయని, మరిన్ని వసతు లు కల్పిస్తామన్నారు. బస్వాపూర్ రిజర్వాయర్‌తోపాటు ధర్మారెడ్డి, బునాదిగా ని, పిలాయిపల్లి కాల్వల పూర్తికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీపై సమీక్షించి రైతుల సమస్యలతోపాటు 18ఏళ్లు నిండిన వారికి కూడా పరిహారం అందేలా చూడాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపా రు. యాదగిరిగుట్టలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతుల కల్పనకు దేవాదాయశాఖ మంత్రితో సమావేశాన్ని ఏర్పాటుచేస్తామన్నారు. గుట్టపైకి ఆటోలను అనుమతించేందుకు ఆలోచన చేస్తామన్నారు. కొలనుపాకను పర్యాటక ప్రాంతంగా ఏర్పాటుచేస్తామని, రూ. 15కోట్లతో ఆర్అండ్‌బీ నిధులతో బ్రిడ్జి నిర్మాణంతో పాటు జైన దేవాలయం వరకు రోడ్డు వెడల్పు చేస్తామన్నారు. బ్రిడ్జి పనులకు ఈనెల 24న శంకుస్థాపన చేస్తామన్నారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 60కోట్లు కేటాయించామన్నారు. రుద్రవెల్లి, సంగెం, బొల్లేపల్లి, అనాజీపురం వరకు రోడ్లు మంజూరు చేశామన్నారు.

# ఆసిఫాబాద్ రేంజ్ పరిధిలో అక్రమ కలప పట్టివేత

ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ రేంజ్ పరిధిలోని చిర్రకుంట సెక్షన్‌లో అటవీ అధికారులు అక్రమ కలప పట్టుకున్నారు. ఆసిఫాబాద్ రేంజ్ అధికారి అప్పలకొండ తెలిపిన వివరాల ప్రకారం.. ముందస్తు సమాచారం మేరకు మండలంలోని భవానినగర్ నుండి వస్తున్న టాటా ఇండికా విస్టా కారు నెంబర్ (టీఎస్08 యుబి3974) వాహనంలో అక్రమంగా కలప తరలిస్తుండగా సెక్షన్ అధికారి సాయి చరణ్ తన బృందంతో తనిఖీలు నిర్వహించి పట్టుకున్నట్లు తెలిపారు. తనిఖీల్లో 12 కలప దుంగలు పట్టుకున్నారని, వాటి విలువ సుమారు రూ. 50 వేలు ఉంటుందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో బీటు అధికారులు ఎం. శ్రీనివాస్, రాజేష్, డి . శ్రీనివాస్ పాల్గొన్నారు.



# సమ్మక్క జాతర సందడి మొదలు..



మందమర్రి : పట్టణంలో సమ్మక్క-సారలమ్మల జాతర సందడి మొదలైంది. వచ్చే నెల 21వ తేదీ నుంచి జాతర ప్రారంభంకానుండగా, పట్టణంలోని మార్కె ట్, పాతబస్టాండ్, యాపల్ ఏరియాల్లోని దుకాణాల యజమానులు భారీ ఎత్తున బెల్లం నిలువలను అందుబాటులో ఉంచారు. పట్టణంలోని వివిధ కాలనీల్లో వందలాది మంది భక్తులు సమ్మక్క, సారలమ్మలకు మొక్కులు సమర్పించారు. కుటుంబ సభ్యులతో కలసి వచ్చి ఎత్తు బంగారం కొనుగోలు చేశారు.

# భారత్‌లో తగ్గనున్న వ్యవసాయ కూలీల ఉత్పాదకత



దిల్లీ: వాతావరణ మార్పుల వల్ల ఈ శతాబ్దం చివరినాటికి భారత్, పాకిస్థాన్ వంటి దేశాల్లో వ్యవసాయ కూలీల ఉత్పాదకత 40 శాతం మేర పడిపోవచ్చని అమెరికా పరిశోధకుల అధ్యయనం తేల్చింది. దీనివల్ల అంతర్జాతీయ ఆహార భద్రతకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించింది. ఆగ్నేయాసియా, దక్షిణాసియా, పశ్చిమ, మధ్య ఆఫ్రికా, దక్షిణ అమెరికాలోని ఉత్తర భాగంలో శారీరక శ్రమ సామర్థ్యం 70 శాతానికి తగ్గుతుందని తెలిపింది. "వాతావరణ మార్పుల వల్ల పంట దిగుబడులు తగ్గుతాయని కొన్ని విశ్లేషణలు చెబుతూనే ఉన్నాయి. దీనివల్ల ఆహార భద్రత సవాళ్లు మరింత తీవ్రమవుతాయి. కానీ, పంటలు, పశువులతోపాటు వ్యవసాయ కూలీలపైనా దీని ప్రభావం ఉంటుంది. విత్తనాలు నాటడం నుంచి కోతల వరకూ వీరి సేవలు అవసరం. తీవ్రస్థాయి వేడి వల్ల వీరు ఇబ్బందులపాలవుతారు. ఫలితంగా పొలాల్లో పనిచేసే సామర్థ్యం వారికి తగ్గుతుంది" అని పరిశోధనకు నాయకత్వం వహించిన గెరాల్డ్ నెల్సన్ తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో.. ఆసక్తి ఉన్నప్పటికీ కూలీలు పనిచేయలేని పరిస్థితి ఉంటుందన్నారు. దీనివల్ల అదే పనిచేయడానికి అదనపు కూలీలు అవసరమవుతారని పేర్కొన్నారు. ఒకవేళ అంత సంఖ్యలో మనుషులు లభ్యం కాని పరిస్థితులు ఉంటే రైతులు తమ సాగు విస్తీర్ణాన్ని తగ్గించుకోవాల్సి వస్తుందన్నారు. శారీరక శ్రమ సామర్థ్యం (పీడబ్ల్యూసీ)పై కంప్యూటేషనల్ నమూనాలను ఉపయోగించి ఈ అధ్యయనాన్ని నిర్వహించారు.

## మూడు నెలలుగా వణుకుతోన్న గాజా..

# 25వేలు దాటిన మరణాలు



హమాస్ మిలిటెంట్ల అంతమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మూడున్నర నెలలుగా సాగుతోన్న ఈయుద్ధంలో ఇప్పటివరకు 25 వేల మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. గత 24 గంటల వ్యవధిలో 178 మంది మరణించగా.. 300 మంది తీవ్ర గాయాలపాలైనట్లు తెలిపింది. బాధితుల్లో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే ఉన్నట్లు ఐక్యారాజ్య సమితి పేర్కొంది. 'అక్టోబర్ 7 నుంచి ఇప్పటి వరకు 25,105 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో 62,681 మంది గాయాలపాలయ్యారు. అనేక ప్రాంతాల్లో శిథిలమైన భవనాల కింద ఎంతో మంది చిక్కుకుపోయారు. వారు విషమ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు' అని గాజా ఆరోగ్య విభాగం అధికార ప్రతినిధి అష్రాఫ్ అల్-కిద్రా పేర్కొన్నారు. చనిపోయిన వారిలో హమాస్ మిలిటెంట్లు, సాధారణ పౌరులు ఎంతమంది ఉన్నారనే విషయాన్ని వెల్లడించలేదు. అయితే, ఇజ్రాయెల్ సైన్యం ప్రకారం దాదాపు 9వేల మంది హమాస్ మిలిటెంట్లు హతమైనట్లు సమాచారం. అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదుల మెరుపుదాడితో ఇజ్రాయెల్ ఉలిక్కిపడింది. ఆ ఘటనలో 1200 మంది ప్రాణాలు కోల్పోయారు. అనంతరం ఇజ్రాయెల్ సైన్యం మొదలు పెట్టిన ప్రతిదాడులతో గాజా విలవిలలాడుతోంది. 85శాతం గాజావాసులు తమ నివాసాలను వదిలిపెట్టి పోయారు. ఐరాస శరణార్థి శిబిరాల్లో లక్షల మంది తలదాచుకుంటున్నారు. 23లక్షల గాజా వాసుల్లో మూడోవంతు ఆకలితో అలమటిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి పేర్కొంది. వేల సంఖ్యలో ప్రాణనష్టం జరిగిపోయినప్పటికీ.. ఇప్పట్లో యుద్ధం ముగిసే అవకాశం కనిపించడం లేదు.

## ఇజ్రాయెల్‌కు భారీ షాక్..

# సైన్యంపై హమాస్ ఆర్‌పీజీ లాంచర్



హమాస్‌తో జరుగుతోన్న పోరులో తాజాగా ఇజ్రాయెల్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హమాస్ మిలిటెంట్లు ఆర్‌పీజీ లాంచర్‌ను ప్రయోగించడంతో 24 మంది సైనికులు మృతి చెందినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. సెంట్రల్ గాజాలో రెండు భవనాలను కూల్చేందుకు సైనికులు పేలుడు పదార్థాలను అమర్చుతుండగా.. సమీపంలోని ట్యాంక్‌పైకి హమాస్ గ్రనేడ్‌ను ప్రయోగించింది. దాని ధాటికి మందుగుండు పేలిపోయింది. ఆ భవనాలు సైనికులపై కుప్పకూలాయి. యుద్ధం మొదలైన తర్వాత ఈ స్థాయిలో ప్రాణనష్టం సంభవించడం ఇదే తొలిసారి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రస్తుత దుర్ఘటనతో యుద్ధం నిలిపివేయాలంటూ బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వంపై బాధితుల కుటుంబాల నుంచి మరింత ఒత్తిడి పెరగనుందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఈ దాడికి కొన్ని గంటల ముందు గాజాలోని ఖాన్ యూనిస్‌లో ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దాడిలో 50 మంది పాలస్తీనా వాసులు మృతి చెందారు. రెండు వర్గాల మధ్య పోరులో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా ఇజ్రాయెల్ చర్యలు తీసుకోవాలని అమెరికా పిలుపునిచ్చింది. ఈ యుద్ధంతో గాజాలోని 85 శాతం ప్రజలు తమ సొంతప్రాంతాలను వీడాల్సి వచ్చింది. ప్రతి నలుగురిలో ఒకరు ఆకలితో అలమటిస్తున్నారని ఐరాస గణాంకాలు వెల్లడించాయి. అక్టోబర్ ఏడున హమాస్ ఉగ్రదాడి జరిపి, సుమారు 240 మందిని తన చెరలో బంధించింది. ప్రపంచదేశాల ప్రయత్నాలతో వారిలో కొందరు విడుదల కాగా.. దాదాపు 100 మంది బందీలుగానే ఉన్నారు. వారు విడుదలయ్యే వరకు, హమాస్‌పైై వరకు ఈ యుద్ధం కొనసాగుతుందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చెప్తున్నారు. కాగా, హమాస్ చెరలో ఉన్న బందీల బంధువులు సోమవారం ఇజ్రాయెల్ పార్లమెంటును ముట్టడించారు. ఆర్థిక కమిటీ సమావేశం జరుగుతుండగా ఒక్కసారిగా దూసుకొచ్చారు. అక్కడ బందీలు మరణిస్తుంటే మీరు ఇక్కడ కూర్చోవడానికి వీల్లేదని నిరసన వ్యక్తంచేశారు.

## 184 మంది మయన్మార్

# సైనికులను వెనక్కి పంపిన భారత్



అంతర్యుద్ధం కారణంగా అట్టుడుకుతున్న మయన్మార్ నుంచి భారీగా సైనికులు భారత్‌లోకి చొరబడుతున్నారు. కొన్నాళ్ల క్రితం మిజోరంలోకి ప్రవేశించిన 184 మంది సైనికులనుభారత్ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని అస్సాం రైఫిల్స్ వెల్లడించింది. మరో 92 మందిని నేడు మయన్మార్‌కు పంపిస్తామని తెలిపింది. గత వారం అరాకన్ ఆర్మీ సాయుధులు మయన్మార్ సైనిక క్యాంప్‌పై దాడి చేశారు. దీంతో మొత్తం 276 మంది అక్కడి సైనికులు భారత్‌లో చొరబడ్డారు. ఇందుకోసం వారు భారత్-మయన్మార్-బంగ్లాదేశ్ కూడలిలోని బందూక్‌బంగా గ్రామాన్ని వాడుకున్నారు. ఇది దక్షిణ మిజోరంలో ఉంది. వీరి వద్ద ఆయుధాలు, మందుగుండు సామగ్రి కూడా ఉన్నాయి. వీరు నేరుగా పర్వాలోని అస్సాం రైఫిల్స్ క్యాంప్‌లో లొంగిపోయారు. నాటి నుంచి అస్సాం రైఫిల్స్ వారి బాగోగులు చూసుకుంటోంది. వీరిని శనివారం ఆయిజోల్‌కు తరలించారు. అక్కడి లెంగ్‌పుయ్ ఎయిర్ పోర్టు నుంచి మయన్మార్‌కు పంపించారు. ఈ గ్రూపులో కర్నల్, 36 మంది ఆఫీసర్లు, 240 మంది జవాన్లు ఉన్నారు. 2021 నుంచి మయన్మార్‌లో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడ ప్రజా ప్రభుత్వాన్ని సైన్యం కూలదోయడంతో అంతర్యుద్ధానికి బీజం పడింది. 'త్రీబ్రదర్‌హుడ్ అలయన్స్' భారీ ఎత్తున సైన్యంపై దాడులు మొదలుపెట్టింది. ఇందులో మయన్మార్ జాతీయ ప్రజాస్వామ్య కూటమి సైన్యం (ఎంఎన్‌డీఏఏ), టాంగ్ జాతీయ విమోచన సైన్యం(టీఎన్‌ఎల్‌ఏ), అరాకన్ ఆర్మీ(ఏఏ) భాగస్వామ్య పక్షాలుగా ఉన్నాయి. దేశంలో అత్యంత శక్తిమంతమైన సాయుధ తిరుగుబాటు సంస్థలుగా వీటికి పేరుంది. ఇవి కీలక పట్టణాలను స్వాధీనం చేసుకొని సమాంతర ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నాయి. వీరి దాడులు తట్టుకోలేక వందల మంది సైనికులు భారత్‌లోకి చొరబడుతున్నారు.

# అమెరికాలోని రెండు పాఠశాలల్లో హిందీ

పాఠశాలల్లో హిందీని ప్రపంచ భాషగా ప్రవేశపెట్టడంపై కాలిఫోర్నియాలోని భారతీయ అమెరికన్ల ఆకాంక్ష ఎట్టకేలకు నెరవేరింది. అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో రెండు ప్రభుత్వ పాఠశాల పాఠ్య ప్రణాళికలో హిందీని ప్రపంచ భాషగా చేర్చారు. అక్కడి హెూర్నర్ మిడిల్ స్కూల్, ఇర్వింగ్టన్ హైస్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరం నుంచి పాఠ్యప్రణాళికలో ప్రయోగాత్మకంగా హిందీని ప్రవేశపెట్టాలని అక్కడి బోర్డు ఈ నెల 17న నిర్ణయించింది. కాలిఫోర్నియా రాష్ట్ర విద్యా సంస్థల్లో హిందీ భాషను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి. ఈ నిర్ణయాన్ని అక్కడి భారతీయ అమెరికన్లు స్వాగతించారు.




## ఆస్ట్రేలియా 'గోల్డెన్ వీసాలు' ఇక బంద్..

# భారతీయులపై ప్రభావమెంత..




ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్టుబడులకు కీలకమైన 'గోల్డెన్ వీసా'ల జారీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ వీసా ప్రోగ్రామ్ ఆశించిన ఆర్థిక ఫలితాలను ఇవ్వట్లేదని ఆ దేశ హెూం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీని స్థానంలో వృత్తి నిపుణులకు ఇచ్చే వీసాలను పెంచనున్నట్లు తెలిపింది. విదేశాలకు చెందిన సంపన్న పెట్టుబడిదారులు కొన్నేళ్ల పాటు తమ దేశంలో నివసించేందుకు వీలుగా ఈ గోల్డెన్ వీసాలను జారీ చేస్తుంటారు. ఆస్ట్రేలియా నిబంధనల ప్రకారం.. కనీసం 5 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేవారు ఈ వీసాతో ఐదేళ్ల పాటు అక్కడ ఉండొచ్చు. విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు 2012లో ఈ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. హెూంశాఖ గణాంకాల ప్రకారం.. ఇప్పటివరకు దాదాపు లక్ష మంది ఈ ప్రోగ్రామ్ కింద ఆస్ట్రేలియాలో రెసిడెన్సీ దక్కించుకున్నారు. ఇందులో 85శాతం చైనా మిలియనీర్లే కావడం గమనార్హం. అయితే, గత కొన్నేళ్లుగా ఈ స్కీమ్‌పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వీసా ప్రోగ్రామ్‌ను దుర్వినియోగం చేసి కొందరు విదేశీయులు అక్రమ సంపదను తరలిస్తున్నారనే వాదనలున్నాయి. దీంతో వీటి జారీని రద్దు చేస్తున్నట్లు హెూంమంత్రి క్లేర్ ఓ నీల్ తమ ప్రకటనలో వెల్లడించారు. వీటి స్థానంలో వృత్తి నిపుణులకు మరిన్ని ఎక్కువ వీసాలు జారీ చేయడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించనుందని తెలిపారు. ఇప్పటికే కెనడా, బ్రిటన్, సింగపూర్ వంటి దేశాలు కూడా ఈ తరహా వీసా స్కీమ్‌లను రద్దు చేశాయి. ఆస్ట్రేలియా నిర్ణయం భారతీయులపై తక్కువ ప్రభావమే చూపించనుందని నిపుణులు చెబుతున్నారు. 2022 వరకు ఉన్న గణాంకాలను పరిశీలిస్తే.. ఈ దేశంలో అమెరికా, యూకే దేశస్థులు ప్రధాన పెట్టుబడిదారులుగా ఉన్నారు. ఆ తర్వాత బెల్జియం, జపాన్, సింగపూర్ వంటి దేశాలున్నాయి. మొత్తం విదేశీ పెట్టుబడుల్లో భారత్ 17వ స్థానంలో ఉంది. ఇక, వృత్తి నిపుణులను పెంచుకోవాలని ఆస్ట్రేలియా భావిస్తోంది. విదేశీ విద్యార్థుల కోసమూ ప్రత్యేక వీసా ప్రోగ్రామ్‌లు తీసుకురావాలని భావిస్తోంది. ఈ పరిణామాలు నైపుణ్యం గల భారత యువతకు ప్రయోజనకరమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# హీరో నుంచి ఖరీదైన బైక్.. మేవ్రిక్ 440 విశేషాలివీ..!



గత కొన్ని రోజులుగా ఊరిస్తున్న మేవ్రిక్ 440 మోటార్ సైకిల్‌ను ఎట్టకేలకు హీరో మోటోకార్ప్ఆవిష్కరించింది.హీరో వరల్డ్ పేరిట నిర్వహించిన ఈవెంట్‌లో మంగళవారం ఈ బైక్‌ను పరిచయం చేసింది. హీరో ఇప్పటివరకు లాంచ్ చేసిన వాటిలో ఇదే ఖరీదైన బైక్ కానుంది. దీంతోపాటు హీరో ఎక్స్‌ట్రీమ్‌లో 125సీసీ బైక్‌ను కూడా లాంచ్ చేసింది. హీరో మేవ్రిక్ 440 బుకింగ్స్ ఫిబ్రవరిలో ప్రారంభం కానున్నాయి. బైక్ ధర సైతం అదే సమయంలో వెల్లడించనున్నారు. దీని ధర సుమారు రూ.2.49 లక్షలు (ఎక్స్‌షోరూమ్) ఉండొచ్చని అంచనా. ఏప్రిల్ నుంచి డెలివరీలు ప్రారంభం కానున్నాయి. గతేడాది హీరో- హార్లే భాగస్వామ్యంలో వచ్చిన హార్లేడేవిడ్‌సన్ ఎక్స్ 440 ప్లాట్‌ఫామ్‌పైనే కొత్త మేవ్రిక్ 440ని తీసుకొచ్చారు. ఈ బైక్ ఫీచర్ల విషయానికొస్తే.. అతిపెద్ద ఫ్యూయల్ ట్యాంక్, సింగిల్ పీస్ లాంగ్ సీట్, హెచ్ ఆకారంలో కూడిన ఎల్‌ఈడీ డీఆర్‌ఎల్స్, వృత్తాకారంలో చిన్నపాటి ఇండికేటర్లను ఇచ్చారు. వెనక భాగం మాత్రం హార్లే డేవిడ్‌సన్ ఎక్స్440 మాదిరిగానే ఉంది. ముందువైపు టెలిస్కోపిక్ సస్పెన్షన్, వెనకవైపు డ్యూయల్ షాకర్స్ ఇచ్చారు. రెండువైపులా డిస్క్‌బ్రేక్ ఇచ్చారు. డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, స్మార్ట్‌ఫోన్‌కు కనెక్ట్ చేసుకునేందుకు వీలుగా బ్లూటూత్ కనెక్టివిటీ, కాల్/ టెక్ట్స్ నోటిఫికేషన్ అలర్ట్స్, టర్న్ బై టర్న్ నావిగేషన్ సిస్టమ్ ఇందులో ఉన్నాయి. హార్లే డేవిడ్‌సన్ తరహాలో ఇందులోనూ 440 సీసీ ఆయిల్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ అమర్చారు. 6 స్పీడ్ గేర్‌బాక్స్ ఉంది. ఈ ఇంజిన్ 36 ఎన్ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుందని కంపెనీ చెబుతోంది. ఈ20 పెట్రోల్‌కు సపోర్ట్ చేస్తుంది. ఈ బైక్ ట్రయంఫ్ స్క్రాంబ్లర్ 400, స్పీడ్ 400, హార్లే ఎక్స్440, రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్, క్లాసిక్ 350, హెూండా సీబీ 350 బైక్స్‌కు గట్టి పోటీ ఇవ్వనుంది. హీరో వరల్డ్ వేదికగా 125సీసీ సెగ్మెంట్‌లో హీరో మోటోకార్ప్ ఎక్స్‌ట్రీమ్ 125ఆర్‌ను ఆవిష్కరించింది. ఇది ఇంజిన్ బ్యాలెన్సర్ టెక్నాలజీపై (%జుదీ%) ఈ బైక్‌ను తీసుకొచ్చినట్లు తెలిపింది. ఈ కొత్త టెక్నాలజీ స్మూత్ పవర్, ఇన్‌స్టంట్ టార్క్‌ను విడుదల చేస్తుందని పేర్కొంది. కొత్త ఎక్స్‌ట్రీమ్ బ్లూ, ఫైర్‌స్టార్మ్ రెడ్, స్టాలియన్ బ్లాక్ రంగుల్లో ఐబీఎస్, ఏబీఎస్ వేరియంట్లలో లభిస్తుంది. ఫిబ్రవరి 20 నుంచి ఇది అందుబాటులోకి రానుంది. దీని ధరను రూ.95వేలు (ఎక్స్‌షోరూమ్ దిల్లీ)గా నిర్ణయించారు.

# బాస్మతి పంట భారత్ కి ఎలా వచ్చిందో తెలుసా..



ప్రపంచంలోనే అత్యుత్తమ బియ్యంగా బాస్మతి ఎంపికైంది. ఫుడ్ అండ్ ట్రావెల్ గైడ్ టేస్ట్ అట్లాస్ 2023-24 సంవత్సరానికి ప్రపంచంలోనే అత్యుత్తమ బియ్యం జాబితాను విడుదల చేసింది. ఇందులో బాస్మతి మొదటి స్థానంలో, ఇటలీకి చెందిన అర్బోరియో రెండో స్థానంలో, పోర్చుగల్‌కు చెందిన కరోలినా రైస్ మూడో స్థానంలో ఉన్నాయి. బాస్మతి వాసన, రుచి, పెద్ద గింజలు ఉన్నప్పటికీ, ఇది గ్లూటెన్ రహితంగా కూడా ఉంటుంది. భారతీయ బాస్మతిలో ఎక్కువ ఫైబర్ ఉంటుంది. పులావ్ అయినా, బిర్యానీ అయినా, బాస్మతి భారతీయులకు ఎప్పుడూ ఇష్టమైనదే. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా బాస్మతి బియ్యాన్ని సరఫరా చేస్తుంది. అలాగే పాకిస్తాన్‌లో కూడా బాస్మతీని సాగు చేస్తుంది. అయితే ఎగుమతి పరంగా భారతదేశం మొదటి స్థానంలో ఉంది. ఇదిలా ఉంటే 2021లో రక్షిత భౌగోళిక సూచిక ట్యాగ్ కోసం భారతదేశం యూరోపియన్ యూనియన్‌కు దరఖాస్తు చేసినప్పుడు, పాకిస్తాన్ నిరసన ప్రకటించింది. ట్యాగ్ లభిస్తే తమ మార్కెట్‌ను కోల్పోతామని పాకిస్థాన్ భయపడింది. బాస్మతిని ఎగుమతి చేయడం ద్వారా భారతదేశం ప్రతిసంవత్సరం 6.8 బిలియన్ డాలర్లను సంపాదిస్తుంది. కానీ పాకిస్తాన్ మాత్రం 2.2 బిలియన్ డాలర్లు మాత్రమే సంపాదిస్తుంది. సంస్కృత పదాలు వాస్, మయాప్ నుంచి బాస్మతి పేరు వచ్చింది. వాస్ అంటే సువాసన, మయాప్ అంటే లోతు. అయితే ఇందులో వాడిన మతి అనే పదానికి రాణి అనే అర్థం కూడా ఉంది. అందుకే దీనిని సువాసనల రాణి అని పిలుస్తారు. విశేషమేమిటంటే సువాసనకు పేరుగాంచిన దీన్ని తయారు చేసిన వెంటనే ఆ వాసన పరిసరాలకు చేరుతుంది. హిమాలయాల దిగువ ప్రాంతంలోని ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, జమ్మూకాశ్మీర్‌లలో బాస్మతిని ఎక్కువగా పండిస్తారు. అయితే పురాతన భారతదేశంలో కూడా బాస్మతిని పండించినట్లు చరిత్ర చెబుతుంది. ఆహారం పై రాసిన ఆరోమాటిక్ రైసెస్ అనే పుస్తకం ప్రకారం, హరప్పా - మొహెంజొదారో త్రవ్వకాలలో కూడా దీనికి సంబంధించిన ఆధారాలు లభించాయని చెబుతున్నారు. పెర్షియన్ వ్యాపారులు వ్యాపారం కోసం భారతదేశానికి చేరుకున్నప్పుడు, వారు తమతో పాటు అనేక రకాల సుగంధ బియ్యాన్ని తీసుకువచ్చారని చరిత్ర చెబుతుంది. భారతీయ వ్యాపారులు 1766లో మధ్య ప్రాచ్య దేశాలకు బియ్యాన్ని ఎగుమతి చేయడం ప్రారంభించినట్లు అనేక చరిత్ర పుస్తకాల్లో రచించారు. బాస్మతి భారతదేశంలో మాత్రమే కాకుండా పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లో కూడా సాగు చేస్తారు. సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యమత్ వంటి అనేక దేశాలకు భారతదేశం గరిష్టంగా బాస్మతి బియ్యాన్ని ఎగుమతి చేస్తోంది. బాస్మతిని దాని సువాసన ద్వారా కూడా గుర్తించవచ్చు. బాస్మతి ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ బాస్మతి బియ్యం అసలైనదో కాదో నిర్ణయిస్తుంది. అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రకారం, 6.61 మిమీ పొడవు, 2 మిమీ మందం ఉన్న బియ్యాన్ని బాస్మతిగా వర్గీకరించారు. కానీ దాని పేరు కూడా రాష్ట్రాల ప్రాతిపదికన పెట్టారు. ఉదాహరణకు, డెహ్రాడూన్‌లో పండించే డెహ్రాడూన్ బాస్మతి అని పిలుస్తారు. అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రకారం, భారతదేశంలో బాస్మతిలో చాలా రకాలు ఉన్నాయి. ఇందులో బాస్మతి 217, బాస్మతి 370, టైప్ 3 (డెహ్రాడూన్ బాస్మతి), పంజాబీ బాస్మతి 1, పూసా బాస్మతి 1, కస్తూరి, హర్యానా బాస్మతి 1, మహి సుగంధ్, తారావోరి బాస్మతి 19 / కర్నాల్ లోకల్), రణబీర్ బాస్మతి, బాస్మతి 386 ఉన్నాయి.

# అమెరికాను వణికిస్తున్న మంచు తుఫాను.. 50 మంది మృతి

ఈ శీతాకాలంలో అగ్రరాజ్యం అమెరికాను మంచు తుఫాను (%ఔఱఅ్‌వతీ ň్‌శీతీఎ%) వణికిస్తోంది. గత వారం రోజులకుపైగా అక్కడ భారీగా ఎడతెరిపిలేని మంచు కురుస్తోంది. రహదారులపై దట్టమైన మంచు పేరుకుపోయింది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అమెరికాలోని పలు రాష్ట్రాల్లో ఈ శీతాకాలపు తుఫాను కారణంగా పదుల సంఖ్యలో మరణాలు సంభవించినట్లు యూఎస్ మీడియా శుక్రవారం వెల్లడించింది. వాతావరణ ప్రతికూల పరిస్థితులు కారణంగా సుమారు 50 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది (%షమ్‌ష్ఠవతీ-తీవశ్రీ్‌వస ఎమ్‌ష్ఠం%). శీతల ఉష్ణోగ్రతలు, చలి గాలులు, దట్టమైన మంచు పేరుకుపోయిన రహదారులపై జరిగిన ఘోర ప్రమాదాల కారణంగా ఈ మరణాలు నమోదైనట్లు పేర్కొంది.టేనస్సీ రాష్ట్రంలో 14 వాతావరణ సంబంధిత మరణాలు నమోదైనట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య విభాగం వెల్లడించింది. అదేవిధంగా.. మక్కా తీర్థయాత్రకు వెళ్లి తిరిగి వస్తున్న ఐదుగురు మహిళలు మంగళవారం పెన్సిల్వేనియా హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు పోలీసులు తెలిపారు. కెంటుకీలో కూడా ఐదు మరణాలు సంభవించినట్లు ఆ రాష్ట్ర గవర్నర్ ఆండీ బెషీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇక ఒరెగాన్ రాష్ట్రంలో మంచు తుఫాను సమయంలో విద్యుత్ పవర్ లైన్ ఆగి ఉన్న కారుపై పడటంతో విద్యుదాఘాతానికి గురై ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు పోర్ట్‌ల్యాండ్ నగర అగ్నిమాపక విభాగం తెలిపింది. ఇల్లినాయిస్, కాన్సాస్, న్యూ హాంప్‌షైర్, న్యూయార్క్, విస్కాన్సిన్, వాషింగ్టన్ తదితర రాష్ట్రాల్లో కూడా మరణాలు నమోదైనట్లు యూఎస్ మీడియా వెల్లడించింది.మధ్య పశ్చిమ ప్రాంతంలో మంచు తుఫాను ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పసిఫిక్ నార్త్‌వెస్ట్, రాకీ పర్వతాలు, న్యూ ఇంగ్లాండ్, పశ్చిమ న్యూయార్క్‌లోని కొన్ని ప్రాంతాల్లో తుఫాను ప్రభావం అధికంగా ఉన్నట్లు తెలిపారు. న్యూయార్క్‌లోని బఫెలో సమీపంలో ఐదు రోజుల వ్యవధిలో సుమారు 75 అంగుళాల (1.9 మీటర్లు) మంచు కురిసిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మంచు తుఫాను కారణంగా అమెరికాలోని అన్ని రాష్ట్రాల్లో (%ఖఅ్‌వస ň్‌వం%) పాఠశాలలను అధికారులు మూసివేశారు. ఈ మంచు తుఫాను ప్రభావం విద్యుత్ సరఫరాపై కూడా తీవ్ర ప్రభావం చూపింది.

## కంగనా రనౌత్ 'ఎమర్జన్సీ'.. రిలీజ్ ఎప్పుడంటే?



గతేడాది తేజస్, చంద్రముఖి-2 సినిమాలతో మెప్పించిన బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్. ప్రస్తుతం ఆమె ఎమర్జన్సీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కంగనా దర్శకత్వం వహించడమే కాకుండా.. నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్, మణికర్ణిక ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో ఇందిరా గాంధీ పాత్రలో కంగనా రనౌత్ కనిపించనున్నారు. 1975లో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో జరిగిన పరిణా మాలే కథాంశంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. అప్పట్లో ఎమర్జన్సీ సమయంలో జరిగిన సంఘటనలతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా రిలీజ్ తేదీని మేకర్స్ ప్రకటించారు. ఈ ఏడాది జూన్ 14న రిలీజ్ చేయనున్నట్లు కంగనా రనౌత్ ట్వీట్ చేసింది. ఆమె ట్విటర్‌లో రాస్తూ.. 'ఇండియా చీకటి రోజుల వెనక స్టోరీని చూడండి.

## హీరోగా తెలుగు కమెడియన్.. టైటిల్‌గా ఫేమస్ డైలాగ్

'ఈ నగరానికి ఏమైంది', 'మీకు మాత్రమే చెబుతా', 'సేవ్ టైగర్' సినిమాలతో కమెడియన్‌గా పాపులారిటీ సంపాదించిన అభినవ్ గోమటం.. ఇప్పుడు హీరో అయిపోయాడు. 'ఈ నగరానికి ఏమైంది' మూవీలో అతడు చెప్పిన పాపులర్ డైలాగ్ పేరునే ఇప్పుడు టైటిల్ చేసేశారు. ఈ చిత్రంలో అభినవ్ కథానాయకుడు. 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా' అనే టైటిల్ నిర్ణయించడంతో పాటు పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. వైశాలి రాజ్ హీరోయిన్. తిరుపతి రావు ఇండ్ల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. భవాని కాసుల, ఆరెమ్ రెడ్డి, ప్రశాంత్.వి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దర్శకుడు మాట్లాడుతూ.. హాస్యనటుడు, సహాయ నటుడిగా ప్రశంసలు అందుకున్న అభినవ్‌లోని కొత్త కోణాన్ని ఈ చిత్రంలో చూస్తారని చెప్పాడు. లవ్, కామెడీ ఎంటర్‌టైనర్‌గా చిత్రాన్ని తీస్తున్నట్లు పేర్కొన్నాడు. కొత్తదనంతో కూడిన ఈ చిత్రం తప్పకుండా అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉందని అన్నాడు. ఫిబ్రవరి చివర్లో సినిమాని థియేటర్లలో రిలీజ్ చేస్తామని పేర్కొన్నాడు.

# మలైకోట్టై వాలిబన్ టీం ప్లాన్ అదిరింది.. గ్లోబల్ మార్కెట్‌పై మోహన్ లాల్ ఫోకస్



మలయాళ హీరో మోహన్ లాల్ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. ఈ ప్రాజెక్టుల్లో ఒకటి మలైకోట్టై వాలిబన్ లిజో జోష్ పెల్లిస్సెరీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ రిపబ్లిక్ డే కానుకగా జనవరి 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్ మోహన్ లాల్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఇప్పటికే పాన్ ఇండియా మార్కెట్‌లో మాలీవుడ్ సినిమాల సత్తా చాటిన మోహన్‌లాల్ మరోసారి ఈ సినిమాతో గ్లోబల్ మార్కెట్ వద్ద తమ స్టామినా ఏంటో చూపించాలనుకుంటున్నట్టు తాజా ప్రమోషనల్ యాక్టివిటీస్‌తో అర్థమవుతోంది. ఒక్క కేరళలోనే ప్రీ సేల్స్ 2.6 కోట్లు అధిగమించిందంటే క్రేజ్ ఉండబోతుందో అర్థం చేసుకోవచ్చు. చిన్నారుల కోసం మలైకోట్టై వాలిబన్ కామిక్ బుక్‌ను పంపిణీ చేయగా.. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. మాలీవుడ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మలైకోట్టై వాలిబన్ యూకేలో భారీ స్థాయిలో విడుదలవుతుందని ఓ వార్త బయటకు కూడా వచ్చింది. ఓపెనింగ్ వీక్ 175ం థియేటర్లలో విడుదలవుతూ హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. మలైకోట్టై వాలిబన్ ఇప్పటికే యూకేలో పెద్ద సంఖ్యలో థియేటర్లలో విడుదలవుతున్న మలయాళ సినిమాగా రికార్డుల్లోకెక్కింది. ఈ చిత్రంలో హరీష్ పేరడి కీ రోల్ పోషిస్తుండగా.. బాలీవుడ్ యాక్టర్లు విద్యుత్ జమ్వాల్, రాధికా ఆప్టే, సోనాలీ కులకర్ణి, డానిష్ సేత్, మనికంద రాజన్, ఆండ్రియా రావెరా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ లుక్, ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఈ చిత్రాన్ని మ్యాక్స్ ల్యాబ్స్-సెంచరీ ఫిలిమ్స్ బ్యానర్లపై జాన్-మేరీ క్రియేటివ్ తెరకెక్కిస్తున్నారు.

# ఈ సారి ఫస్ట్ పార్టుకు మించి.. అయలాన్ 2 వచ్చేస్తుంది




తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న నటుడు శివకార్తికేయన్ ఈ టాలెంటెడ్ హీరో నటించిన చిత్రం అయలాన్ ఆర్ రవికుమార్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో టాలీవుడ్ భామ రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్‌గా నటించింది. తమిళనాట పొంగళ్ కానుకగా జనవరి 12న విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. అయలాన్ తెలుగు వెర్షన్ జనవరి 26న గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా తెలుగు రిలీజ్ డేట్ ఇంకా రాకముందే మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ అందించారు. ఈ సూపర్ హిట్ సినిమాకు సీక్వెల్ కూడా రెడీ అవుతున్నట్టు ప్రకటించారు మేకర్స్. అయలాన్ 2 ఒకే అయింది. కేజేఆర్ స్టూడియోస్, ఫాంటోమ్‌ఎఫ్ఎక్స్ స్టూడియో సంయుక్తంగా ఈ విషయాన్ని ప్రకటించాయి. అయలాన్ సక్సెస్‌తో తాము రెండో పార్టును మీ ముందుకు తీసుకురాబోతున్నట్టు తెలియజేశారు. కోలీవుడ్ నుంచి రాబోతున్న పర్‌ఫెక్ట్ పాన్ వరల్డ్ సినిమా కావడం ఖాయమని అంటున్నారు ట్రేడ్ పండితులు. ఇండియన్ సినిమాలో మాస్టర్ లాంటి సినిమా కోసం జనవరి 18న అయలాన్ 2 కోసం అధికారికంగా ఒప్పందం చేసుకోవడం జరిగింది. రూ.50 కోట్లు ప్రత్యేకించి వీఎఫ్ఎక్స్, సీజీఐ పనుల కోసం వెచ్చించనున్నామని.. అసమానమైన విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా సినిమా అందించే ప్రయత్నంలో ఉన్నామని చెబుతూ మేకర్స్ సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పుడీ అనౌన్స్‌మెంట్‌తో మూవీ లవర్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్, ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించాడు. అయలాన్‌లో శరద్ కేల్కర్, ఇషా కొప్పికర్, భానుప్రియ, యోగి బాబు, కరుణాకరన్, బాల శరవణన్ ఇతర కీలక పాత్రలు పోషించారు. శివకార్తికేయన్ మరోవైపు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఓ సినిమా కూడా చేస్తున్నాడని తెలిసిందే.

## శిక్షణలో మహేశ్



అగ్ర దర్శకుడు రాజమౌళితో సినిమా...అందులోనూ సాహసాలతో కూడిన కథ అన్నప్పుడు నటులు శారీరకంగా ఎదురయ్యే సవాళ్లకి సిద్ధం కావాల్సిందే. మహేశ్‌బాబు ప్రస్తుతం అదే ప్రయత్నంలోనే ఉన్నారు. జర్మనీలో ప్రత్యేక వైద్య నిపుణుల సమక్షంలో శారీరక శిక్షణ తీసుకుంటున్నారు. ఆ విషయాన్ని మహేశ్‌బాబు సామాజిక మాధ్యమాల ద్వారా స్వయంగా వెల్లడించారు. త్వరలోనే మహేశ్ – రాజమౌళి కలయికలో సినిమా పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో సాగే ఓ అడ్వంచరస్ కథతో ఆ చిత్రం సాగుతుంది. స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈమధ్యే మహేశ్ జర్మనీ వెళ్లడంతో ఈ సినిమాకి సంబంధించిన సాంకేతిక విషయాల్ని చర్చించడం కోసమే అక్కడకి వెళ్లారనే ప్రచారం సాగింది. కానీ శారీరక సన్నద్ధత కోసమే మహేశ్ అక్కడికి వెళ్లినట్టు ఆయన పంచుకున్న సమాచారంతో స్పష్టమైంది. అయితే ఈ సినిమా కోసం హాలీవుడ్ నటులు, సాంకేతిక నిపుణుల్ని ఎంపిక చేసుకునే ప్రయత్నాలు కూడా జరుగుతున్నట్టు తెలుస్తోంది. సంగీత దర్శకుడు కీరవాణి స్వరాలకి సంబంధించిన పనుల్ని కూడా మొదలుపెట్టినట్టు కథారచయిత విజయేంద్రప్రసాద్ తెలిపారు. చీర్స్ ఫౌండేషన్‌లోని అనాథ పిల్లల కోసం 'గుంటూరు కారం' సినిమాని ప్రత్యేకంగా ప్రదర్శించారు. మహేశ్‌బాబు ఫౌండేషన్ సహకారంతో మహేశ్ కుమార్తె సితార ఈ ప్రదర్శనని ఏర్పాటు చేశారు. పిల్లలతోపాటు, వాళ్ల సంరక్షకులు ప్రదర్శనకు హాజరయ్యారు.

# సముద్రగర్భ డ్రోన్‌ను పరీక్షించిన ఉత్తరకొరియా



సియోల్ :అణ్వస్త్ర సామర్థ్యమున్న సముద్రగర్భ డ్రోన్‌ను ఉత్తరకొరియా విజయవంతంగా పరీక్షించింది. దక్షిణ కొరియా, అమెరికా, జపాన్ సంయుక్తంగా నిర్వహించిన నౌకదళ కసరత్తులకు ప్రతిస్పందనగా శుక్రవారం ఈ డ్రోన్‌ను పరీక్షించినట్టు ఉత్తర కొరియా ప్రకటించింది. కొరియన్ ద్వీపకల్ప ప్రాంతంలో ఉద్రిక్తతలకు అమెరికా దాని ఆసియా మిత్ర దేశాలే కారణమని ఆరోపించింది. తాము పరీక్షించిన డ్రోన్ నౌకలను, నౌకాశ్రయాలను ధ్వంసం చేస్తుందని ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ ప్రకటించారు. దక్షిణ కొరియాతో శాంతియుతంగా తిరిగి ఐక్యమవ్వాలన్న తమ దీర్ఘ కాల లక్ష్యాన్ని చెరిపేసి ఆ దేశాన్ని ప్రధాన శత్రు దేశంగా నిర్వచిస్తూ తమ రాజ్యాంగాన్ని తిరిగి రాసుకుంటామని ఆయన అన్నారు.

# కస్టమర్లకు సైలెంట్ షాకిచ్చిన స్విగ్గీ!





ప్రముఖ ఫుడ్ డెలివరీ దిగ్గజం స్విగ్గీ కస్టమర్లకు షాకిచ్చింది. స్విగ్గీని వినియోగిస్తూ ఫుడ్ ఆర్డర్లు పెట్టుకుంటున్న కస్టమర్ల నుంచి ప్లాట్‌ఫామ్ ఛార్జీలను వసూలు చేస్తుంది. ప్రస్తుతం స్విగ్గీ ఎక్కువ మంది యూజర్ల నుంచి ఆర్డర్‌ను బట్టి రూ.3 ప్లాట్‌ఫామ్ ఫీజులు వసూలు చేస్తుంది. అయితే, పెరిగిపోతున్న డెలివరీలను దృష్టిలో ఉంచుకుని ఆదాయాన్ని గడించేందుకు కొత్త వ్యాపార ఎత్తుగడలు వేస్తోంది. ఇందులో భాగంగా రూ.10 ప్లాట్‌ఫామ్ ఛార్జీలను వసూలు చేసేందుకు సిద్ధమైంది. అందుకు అనుగుణంగానే ఆర్డర్ చేసిన తర్వాత బిల్లులో ప్లాటఫామ్ ఛార్జీ రూ.10 చూపిస్తుంది. డిస్కౌంట్ ఇస్తున్నామంటూ రూ.5 మాత్రమే వసూలు చేస్తుంది. రానున్న రోజుల్లో దీనిని పది రూపాయలకు పెంచే యోచనలో ఉందని, కాబట్టే బిల్లులో ఇలా చూపిస్తుందని వినియోగదారులు అభిప్రాయ పడుతున్నారు. ఈ సందర్భంగా స్విగ్గీ ప్రతినిధి మాట్లాడుతూ.. ప్రస్తుతానికి ఫ్లాట్‌ఫామ్ ఫీజుల్ని పెంచే ఉద్దేశం లేదన్నారు. కాకపోతే కస్టమర్లను అర్థం చేసుకునేందుకు కొన్ని ప్రయోగాలు చేస్తున్నట్లు తెలిపారు. అందులో ఇది కూడా ఓ భాగమేనని అన్నారు. జనవరి 1న,జొమాటో వినియోగదారుల నుంచి ప్లాట్‌ఫారమ్ రూ.3 నుండి రూ.4 పెంచిందని ఎకనమిక్స్ టైమ్స్ నివేదించింది. ఈ కొత్త ఏడాది సందర్భంగా ఎంపిక చేసిన కస్టమర్లకు తాత్కాలికంగా ప్లాట్‌ఫారమ్ ఛార్జీలను కొన్ని ప్రాంతాల్లో ఆర్డర్‌కు రూ.9 వసూలు చేసింది. స్విగ్గీ గత ఏడాది ఏప్రిల్‌లో ఫ్లాట్ ప్లాట్‌ఫారమ్ రుసుమును వసూలు చేయడం ప్రారంభించగా జొమాటో రెండు ప్లాట్‌ఫారమ్‌లు ఆర్డర్‌కు రూ.2 రుసుముతో ప్రారంభమయ్యాయి. ఇప్పుడు స్విగ్గీ మరోమారు ప్లాట్‌ఫారమ్ ఛార్జీలను పెంచేందుకు సిద్ధమైంది.

# ఆర్థిక కష్టాల్లో అగ్రరాజ్యం.. ప్రమాదంలో ఐటీ ఉద్యోగుల భవిష్యత్!



అగ్రరాజ్యం అమెరికాను ఆర్థిక కష్టాలు చుట్టుముడుతున్నాయి. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు, ద్రవ్యోల్బణం వంటి అంశాలు జాబ్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా చిన్న చిన్న స్టార్టప్స్ నుంచి బడా బడా టెక్ కంపెనీల వరకూ ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. దీంతో 2024 జాబ్ మార్కెట్ మరింత దారుణంగా తయారయ్యే అవకాశం ఉందని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. అందుకు ఊతం ఇచ్చేలా 2022లో అమెరికన్ కంపెనీలు 363,832 మందికి లే-ఆఫ్‌లు ప్రకటించగా.. 2023లో గత ఏడాది అత్యధికంగా 721,677 మందికి ఉద్వాసన పలికాయి. ఆ మొత్తం తొలగింపుల్లో 168,032 మంది మెటా, అమెజాన్ ఉద్యోగులేనని అమెరికాకు చెందిన ప్రముఖ స్టాఫింగ్ సంస్థ ఛాలెంజర్, గ్రే అండ్ క్రిస్మస్ తెలిపింది. 'లేబర్ కాస్ట్ ఎక్కువ. కాబట్టే ఈ ఏడాది సైతం సంస్థలు పొదుపు మంత్రం జపిస్తున్నాయి. క్యూ1లో నియామకాలు తగ్గించి..ఉద్యోగులకు కోత విధించేందుకు సిద్ధంగా ఉన్నాయని' ఛాలెంజర్ గ్రే అండ్ క్రిస్మస్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆండీ ఛాలెంజర్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. కోవిడ్-19 వంటి సమయాల్లో ఓ వెలుగు వెలిగిన ఐటీ రంగం.. కృత్రిమ మేధ వంటి టెక్నాలజీ కారణంగా నేల చూపులు చూస్తోంది. ఆర్థిక మాంద్యం, ప్రాజెక్ట్ లేమి వంటి సమస్యల్ని ఎదుర్కొంటున్న ఆయా టెక్ కంపెనీలు ఖర్చుల్ని తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఏఐ టెక్నాలజీ అస్త్రంగా ఉపయోగించుకుంటున్నాయి. ఉద్యోగుల్ని ఇంటికి సాగనంపుతున్నాయని ఆండీ ఛాలెంజర్ తెలిపారు. ఈ ఏడాది మొత్తం సంస్థలు ఆర్థిక సామర్థ్యాలకు అనుగుణంగా ఉద్యోగుల్ని నియమించుకునేలా కసరత్తు చేస్తున్నట్లు ఛాలెంజర్ చెప్పారు. 2023లో రీటైల్ కంపెనీలు 78,840 మందిని తొలగించాయి. ఈ ఏడాది సైతం రీటైల్ రంగంలో తొలగింపులు ఉంటాయన్న ఛాలెంజర్..ఆ రంగం తర్వాత హెల్త్‌కేర్, ప్రొడక్ట్ మ్యానిఫ్యాక్చరింగ్ రంగాలు ఉద్యోగుల్ని తొలగించే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆగ్రహంతో రగిలిపోతున్న గూగుల్ ఉద్యోగులు.. కంపెనీకి చుక్కలు!




ప్రపంచ టెక్నాలజీ దిగ్గజం గూగుల్‌పై ఆ కంపెనీ ఉద్యోగులు అసంతృప్తి, ఆగ్రహాలతో రగిలిపోతున్నారు. ఆల్ఫాబెట్ యాజమాన్యంలోని గూగుల్ ఇటీవల ప్రకటించిన లేఆఫ్‌ల్లో సుమారు 15,000 మందిని తొలగించింది. ఆల్ఫాబెట్ వర్కర్స్ యూనియన్ జనవరి 18న యునైటెడ్ స్టేట్స్‌లోని ఐదు గూగుల్ క్యాంపస్‌లలో నిరసన ప్రదర్శనలను నిర్వహించింది. తొలగింపులను సమర్థించుకోవడానికి కంపెనీ చెబుతున్న కారణాలను బోగస్‌గా పేర్కొంటూ వాటిని సవాలు చేయడం ఈ నిరసనల లక్ష్యం అని బిజినెస్ ఇన్‌సైడర్ నివేదించింది. అసంతృప్త ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆల్ఫాబెట్ వర్కర్స్ యూనియన్.. గత సంవత్సరంలో తొలగింపుల వల్ల దాదాపు 15,000 మంది ఉద్యోగులపై ప్రభావం పడినట్లు వెల్లడించింది. ఇదే జనవరి 18న యూఎస్ అంతటా ఐదు గూగుల్ క్యాంపస్‌లలో నిరసనలు చేపట్టేందుకు యూనియన్‌ను ప్రేరేపించింది. లేఆఫ్‌ల కారణంగా కొంతమంది జాబ్స్ పోవడమే కాకుండా ఉన్న ఉద్యోగులపై ప్రభావం గురించి సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, ఆల్ఫాబెట్ వర్కర్స్ యూనియన్ కమ్యూనికేషన్‌కు నాయకత్వం వహించే స్టీఫెన్ మెక్‌ముర్ట్రీ ఆందోళన వ్యక్తం చేశారు. లేఆఫ్‌లు ఉద్యోగులపై పనిభారాన్ని పెంచడమే కాకుండా విస్తృతమైన ఆందోళనను కలిగిస్తున్నాయన్నారు. ఎరుగుతున్న విమర్శలకు గూగుల్ ప్రతిస్పందిస్తూ తమ చర్యలు "కంపెనీ అతిపెద్ద ప్రాధాన్యతలు, రాబోయే ముఖ్యమైన అవకాశాలలో బాధ్యతాయుతంగా పెట్టుబడి పెట్టడం"లో భాగమని పేర్కొంది. సంస్థాగత మార్పులలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా కొన్ని తొలగింపులు ఉన్నట్లు చెబుతోంది. కంపెనీ లోపల, వెలుపల కొత్త ఉద్యోగాలు పొందడంలో బాధిత ఉద్యోగులకు సహాయం చేయడానికి నిబద్ధతతో ఉన్నట్లు గూగుల్ పేర్కొంటోంది.

## కొనుగోలుదారులకు టాటా మోటార్స్ భారీ షాక్!

ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ కార్ల కొనుగోలు దారులకు భారీ షాకిచ్చింది. ఫిబ్రవరి 1 నుంచి టాటా ఎలక్ట్రిక్ వెహికల్ ధరల్ని 0.7 శాతం పెంచుతున్నట్లు ప్రకటించింది. కార్ల తయారీకి వినియోగించే ముడి సరకు ధరలు పెరగడమే తాజా నిర్ణయానికి కారణమని తెలుస్తోంది. ప్రతి మోడల్ ధర ఎంత పెరుగుతుందనే విషయంపై స్పష్టత రాలేదు. అయితే, టాటా మోటార్స్ నిర్దిష్ట వేరియంట్ మోడల్‌పై 0.7 శాతం సగటు పెరగనుంది. ఫలితంగా, టియాగో, నెక్సాన్, హారియర్, సఫారి వాహనాల ధరలు పెరగనున్నాయి. ఇటీవలే లాంచ్ చేసిన పంచ్ ఈవీ ఎక్స్ షోరూమ్ ధర రూ.11 లక్షలుగా ఉంది. టాటా కంపెనీ తాజాగా తీసుకున్న నిర్ణయంతో దీని ధరలు పెరిగే అవకాశం ఉంది. గత ఏడాది ఏప్రిల్‌లో టాటా మోటార్స్ తన ప్యాసింజర్ వెహికల్ ధరల్ని దాదాపు 0.6 శాతం పెంచింది. మే 1 నుంచి కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి. టాటా కంపెనీ కార్ల ధరల్ని పెంచినప్పటికీ దేశీయ మార్కెట్‌లో ఎలక్ట్రిక్ వాహనాలతో సహా మొత్తం ప్యాసింజర్ వాహన విక్రయాలలో కంపెనీ 9 శాతం వృద్ధిని సాధించింది. డిసెంబర్ 2022లో 40,043 యూనిట్ల అమ్మకాలతో పోలిస్తే 2023 డిసెంబర్ 43,470 యూనిట్లకు చేరుకుంది.

# కరూర్ వైశ్యా లాభం హైజంప్




ముంబై: ప్రైవేట్ రంగ సంస్థ కరూర్ వైశ్యా బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023-24) మూడో త్రైమాసికంలో ఆకర్షణీయ ఫలితాలు సాధించింది. అక్టోబర్-డిసెంబర్(క్యూ3)లో నికర లాభం 43 శాతం జంప్‌చేసి రూ. 412 కోట్లను తాకింది. గతేడాది(2022-23) ఇదే కాలంలో కేవలం రూ. 289 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 2,013 కోట్ల నుంచి రూ. 2,497 కోట్లకు చేరింది గత క్యూ3లో 2.7 శాతంగా నమోదయ్యాయి. నికర ఎన్‌పీఏలు సైతం 0.9 శాతం నుంచి 0.42 శాతానికి దిగివచ్చాయి. వృద్ధి, లాభదాయకత, రుణాల నాణ్యత తదితర అంశాలలో మరోసారి నిలకడైన, పటిష్ట పనితీరును ప్రదర్శించగలిగినట్లు బ్యాంక్ ఎండీ, సీఈవో బి.రమేష్ బాబు పేర్కొన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**